మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | శనివారం | 13-12-2025 | సంపుటి : 14 | సంచిక :187 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Saturday | 13-12-2025 | Volume :14 | Issue:187 | Pages:8 | Cost : 3 |


**విలేకరులు కావలెను**

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలేకరులు కావలెను.

సీనియర్‌లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం

Ph: 9912580066




## ఉపాధి హామీ పథకం
# పేరు మార్పు

కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కార్ మరో సంచలన నిర్ణయానికి తెరలేపింది. ఉపాధి హామీ పథకం పేరును మార్చేసింది. ఇప్పటివరకు మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా ఉన్న పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మార్చుతూ నిర్ణయం తీసుకుంది. ఈ పేరు మార్పుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అంతేకాకుండా ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇప్పటివరకు ఉన్న పనిదినాలను 100 నుంచి 125 రోజులకు పెంచింది. ఇక ఉపాధి హామీ కూలీల వేతనాలను కూడా పెంచింది. ఇక పథకానికి రూ.1.51 లక్షల కోట్లను కేటాయిస్తూ.. నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

2లో

## వికటించిన మధ్యాహ్న భోజనం..
## 44 మంది విద్యార్థులకు అస్వస్థత

**హైదరాబాద్, డిసెంబర్ 12 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణలో మధ్యాహ్న భోజన పథకం అమలులో అధికారుల, ఏజెన్సీల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరుకుందని రుజువు చేసే దారుణ ఘటనలు వరుసగా వెలుగుచూస్తున్నాయి. తాజాగా.. హైదరాబాద్‌లో జరిగిన రెండు వేర్వేరు సంఘటనల్లో సుమారు 50 మందికి పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజనింగ్ బారిన పడ్డారు. ఇది రాష్ట్రంలోని పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యం , భద్రత పట్ల ఉన్న నిబద్ధతను ప్రశ్నార్థకం చేస్తోంది.

హైదరాబాద్‌లోని మాదాపూర్ పరిధిలో ఉన్న చందునాయక్‌తండా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సుమారు 44 మంది విద్యార్థులు వాంతులు, కడుపునొప్పి, విరేచనాలు వంటి లక్షణాలతో బాధపడ్డారు. వెంటనే స్పందించిన పాఠశాల సిబ్బంది విద్యార్థులను కొండాపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స



అందిస్తున్నారు. వీరిలో ఆరుగురి పరిస్థితి కొంచెం ఆందోళనకరంగా ఉండటంతో.. మెరుగైన చికిత్స కోసం వారిని స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించారు.

**బాగ్‌లింగంపల్లి వైనార్టీ గురుకులంలోనూ...**

అదే రోజు.. హైదరాబాద్‌లోని బాగ్‌లింగంపల్లిలో ఉన్న వైనార్టీ గురుకుల పాఠశాలలో కూడా ఫుడ్ పాయిజనింగ్ ఘటన జరిగింది. ఇక్కడ రాత్రి భోజనం తిన్న ఏడుగురు విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, కడుపునొప్పి ఎక్కువ కావడంతో వారిని వెంటనే నిలోఫర్ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్యం నిలకడగానే ఉందని నిలోఫర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ విజయ్ కుమార్ తెలిపారు.

ఈ వరుస ఘటనలు కేవలం యాదృచ్ఛికం కాదని, మధ్యాహ్న భోజనం నాణ్యతలో ఉన్న తీవ్ర నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నాయని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి, కాలువపల్లి ఉన్నత పాఠశాలలోని భోజనాన్ని తనిఖీ చేసినప్పుడు.. 'అన్నం ఉడకలేదు, కూరలు అస్సలు బాగోలేవు, ఇదే మీ పిల్లలకైతే పెడతారా?' అంటూ మధ్యాహ్న భోజన ఏజెన్సీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఎక్కడ నిర్లక్ష్యం జరిగినా ఊరుకోమని ఆమె అప్పుడు హెచ్చరికలు జారీ చేశారు.

కమిషన్ హెచ్చరికలు ఉన్నప్పటికీ.. పాఠశాలల్లో పరిస్థితిలో ఎలాంటి మార్పు రాకపోవడం, వరుసగా ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరగడం చూస్తే.. విద్యార్థుల ఆహారం పట్ల అధికారులు, ఏజెన్సీల ఉదాసీనత స్పష్టంగా కనిపిస్తోంది. ఈ ఘటనలపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## మోదీ విమర్శలకు ప్రియాంక గాంధీ కౌంటర్



రాహుల్, ప్రియాంక గాంధీలపై కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి ప్రశంసలు కురిపించారు. అన్నాచెల్లెళ్లు ఇద్దరూ చాలా ప్రత్యేకత కలిగిన వ్యక్తులని, వారు మాట్లాడే విధానం కూడా ఇతరులకు భిన్నంగా ఉంటుందని, ఎవరితోనూ పోల్చలేమని అన్నారు. ఎన్డీటీవీకి ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో.. ఇటీవల వందేమాతరంపై చర్చ సందర్భంగా రాహుల్, ప్రియాంక ప్రసంగాలను ప్రస్తావించారు. 'వాళ్లు ఇద్దరూ ( రాహుల్ గాంధీ , ప్రియాంక గాంధీలు) యాపిల్స్, ఆరెంజెస్.. వేరే వ్యక్తులతో పోల్చలేం' అని రేణుకా చౌదరి వ్యాఖ్యానించారు.

కాగా, ప్రియాంకా గాంధీ తన ప్రసంగంలో మెరుపులు చూపించగా.. ఆమె కన్నా చాలా సీనియర్ అయిన రాహుల్ గాంధీ మాత్రం వచ్చిన అవకాశాన్ని వృథా చేసుకున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. కానీ, ఇక్కడ పరిగణనలోకి తీసుకోవలసిన విషయం ఏమిటంటే, ఇద్దరూ వేర్వేరు విషయాలపై మాట్లాడారు. అందువల్ల, ఏదైనా పోలిక 'మానసిక విద్వేషం'అవుతుందని, సంబంధిత వ్యక్తులు 'వారి అభిప్రాయానికి అర్హులు' అని ఆమె వ్యాఖ్యానించారు.

2లో

## మాజీ హోం మంత్రి శివరాజ్ పాటిల్
# కన్నుమూత



భారత రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కల్గిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ కేంద్ర హోం మంత్రి శివరాజ్ పాటిల్ సోమవారం రోజు ఉదయం కన్నుమూశారు. మహారాష్ట్ర లాతూర్‌లోని ఆయన స్వగృహమైన 'దేవ్‌ఘర్'లో ప్రాణాలు కోల్పోయారు. ప్రస్తుతం 90 ఏళ్ల వయసు కల్గిన ఆయన.. గత కొంతకాలంగా స్వల్ప అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈక్రమంలోనే శుక్రవారం రోజు ఉదయం ఆరోగ్యం మరింత క్షీణించి క్షణాల్లోనే చనిపోయారు. ఈ విషయాన్ని నేరుగా ఆయన కుటుంబ సభ్యులే

2లో

## తీన్మార్ మల్లన్నపై హెచ్ఆర్సీకి యూట్యూబర్స్ ఫిర్యాదు



**హైదరాబాద్, డిసెంబర్ 12 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌కు శుక్రవారం పలువురు యూట్యూబ్ ఛానళ్ల నిర్వాహకులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు చేశారు. ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వరాచారి మరణంపై సమగ్ర విచారణ జరపాలని, ఈశ్వరాచారి మరణాన్ని బీసీ ఉద్యమానికి లింక్ పెట్టాలని చూస్తున్న మల్లన్నను విచారించాలని వారు విజ్ఞప్తి చేశారు. మల్లన్న ఆఫీసు లోపలి సీసీ ఫుటేజ్‌ను బయటపెట్టాలని, ఈశ్వరాచారి మరణంపై కథనాలు ప్రసారం చేసిన యూట్యూబ్ ఛానల్స్‌పై మల్లన్న తప్పుడు ఫిర్యాదులు చేయిస్తున్నారని యూట్యూబర్లు మండిపడ్డారు.

## ఒక రోజు సీఎం అవుతా : కవిత

**హైదరాబాద్, డిసెంబర్ 12 (నమస్తే హైదరాబాద్) :** బీఆర్ఎస్ నేతలకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. జస్ట్ ఇది టాస్క్ మాత్రమేనని.. టెస్ట్ మ్యాచ్ ముందు ఉందన్నారు. ఇకపై తాను సైలంట్‌గా ఉండేది లేదని కుండబద్దలు కొట్టారు. తన జోలికి వస్తే బీఆర్ఎస్ నేతల అవినీతి చిట్టా విప్పుతానని హెచ్చరించారు. శుక్రవారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో కవిత విలేకర్లతో మాట్లాడుతూ.. భవిష్యత్‌లో తాను సీఎం అయితే బీఆర్ఎస్ పార్టీపై విచారణ చేపడతానన్నారు. 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపై విచారణ చేయిస్తానని చెప్పారు. ప్రతి ఒక్కరికీ టైమ్

2లో



## కేంద్ర కేబినెట్
# సంచలన నిర్ణయాలివే...



**ఢిల్లీ:డిసెంబర్ 12 (నమస్తే హైదరాబాద్) :** ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో సంచలన నిర్ణయాలు తీసుకున్నారు. 2027 జనగణన, మహాత్మా గాంధీ జాతీ య గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు వంటి పలు కీలక నిర్ణయాలను తీసుకున్నారు. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్ మీడియా సమావేశం నిర్వహించారు. మంత్రివర్గంలో తీసుకున్న అంశాలను వివరించారు.

**కీలక నిర్ణయాలు ఇవే..**

1. 2027లో రెండు విడతల్లో జరగనున్న జనగణన కోసం రూ.11,718 కోట్ల బడ్జెట్‌ను కేబినెట్ ఆమోదించింది.ఈ జనగణనను డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించి నిర్వహించనున్నారు.
2. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు 'పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజన' గా మారుస్తూ నిర్ణయం
3. ఈ పథకం కింద ఒక కుటుంబానికి ఏడాదికి ఉన్న గరిష్ఠ పని దినాలను 100 నుంచి 120 రోజులకు పెంచింది. రోజు కూలీని రూ.240గా నిర్ణయించింది. రూ.1.51 లక్షల కోట్లు కేటాయింపు.
4. బొగ్గు గనుల్లో పలు సంస్కరణలు తీసుకురావడానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.
5. పీఎం కిసాన్ సమ్మాన్ యోజన.. ఈ పథకం కింద అందించే మొత్తాన్ని రూ. 6,000 నుంచి రూ.10,000 వరకు పెంచాలని నిర్ణయం తీసుకుంది.
6. దేశవ్యాప్తంగా 57 కొత్త కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇందులో తెలంగాణకు 4, ఆంధ్రప్రదేశ్ కి 4 మంజూరు చేసింది.
7. నాలుగు కీలకమైన రైల్వే ప్రాజెక్టులకు ఆమోదం
8. సహకార రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి కింద రూ.2,000 కోట్ల ఆర్థిక సహాయం
9. పీఎం కిసాన్ సంపద యోజన.. ఈ పథకానికి రూ.6,520 కోట్లు కేటాయింపు.
10. క్వాంటం టెక్నాలజీ పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించడానికి అదనంగా రూ.4,000 కోట్ల నిధులు కేటాయింపు
11. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ లకు బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు లభించేందుకు

2లో

## పల్లెల నుంచే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్



**హైదరాబాద్, డిసెంబర్ 12 (నమస్తే హైదరాబాద్) :** తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ

2లో

# యూపీ మాజీ సీఎం అఖిలేశ్ పర్యటన..

హైదరాబాద్: తెలంగాణలో ఉత్తర్ ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పర్యటిస్తున్నారు. అధికార, ప్రతిపక్ష నేతలను కలుస్తూ తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తున్నారు. జూబ్లీ హిల్స్‌లోని సీఎం రేవంత్ రెడ్డి నివాసానికి వెళ్లిన అఖిలేశ్.. ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు. వివిధ రాష్ట్రాలు, జాతీయ స్థాయి రాజకీయ పరిస్థితులపై మాట్లాడారు.

భేటీ సందర్భంగా తెలంగాణలో ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అఖిలేశ్‌కు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ సీనియర్ నేత రోహిన్ రెడ్డి పాల్గొన్నారు. ఆ తర్వాత కాసేపటికి నందినగర్‌లోని కేటీఆర్ నివాసానికి అఖిలేశ్ యాదవ్ చేరుకోగా బీఆర్ఎస్ నాయకులు ఘనస్వాగతం

2లో



# ఉపాధి హామీ పథకం పేరు మార్చిన మోదీ సర్కార్

దేశవ్యాప్తంగా పల్లెల్లో ఉండే పేదలకు ఉపాధి కల్పించే మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మార్చే నిర్ణయానికి కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అంతేకాకుండా ఇప్పటివరకు ఈ పథకంలో 100 రోజుల పని దినాలు ఉండగా.. వాటిని సంవత్సరానికి 125 రోజులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ గ్యారంటీ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇక ఒక రోజుకు కూలీలకు ఇచ్చే కనీస వేతనాన్ని రూ.240కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది.

ఇక ఈ పూజ్య గ్రామీణ రోజ్‌గార్ యోజన కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 1.51 లక్షల కోట్లు కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుంది. వాస్తవానికి ఈ పథకం 2005లో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని యూపీఏ-1 ప్రభుత్వం.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుతో ప్రారంభించారు. ఆ తర్వాత దానికి మహాత్మా గాంధీ పేరును జోడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు జీవనోపాధి భద్రతను పెంచడమే ప్రధాన లక్ష్యంగా ఈ ఉపాధి హామీ పథకాన్ని అప్పటి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద గ్రామాల్లో నైపుణ్యం లేని శ్రమ చేయడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చే ప్రతీ కుటుంబానికి ఒక ఆర్థిక సంవత్సరంలో కనీసం 100 రోజుల వేతన ఉపాధికి హామీ ఇవ్వబడుతోంది.

# మోదీ విమర్శలకు ప్రియాంక గాంధీ కౌంటర్

'ఆచరణాత్మకంగా ప్రియాంక గాంధీ చాలా మంచి వ్యక్తి... ఆమె తాను మాట్లాడాల్సిన దాని గురించే మాట్లాడింది. రాహుల్ వేరే విషయంపై మాట్లాడారు. ఆయన శైలి భిన్నంగా ఉంటుంది.. బత్తాయిలు, యాపిళ్లను ఎవరూ పోల్చలేరు. ఇది అలా పనిచేయదు. ఇవి చెప్పడానికి భిన్నమైన కథనాలు' అని ఆమె ఎత్తి చూపారు.

"మనమంతా చాలా స్టీరియోటైపిక్‌గా ఆలోచిస్తాం%ొ% ఒక నిర్దిష్టమైన స్పందన రావాలి.. అలా రావాల్సి ఉండకూడదు అనుకుంటాం.. కానీ అలా జరగదు. వివిధ వ్యక్తులు విషయాలను వేర్వేరుగా ప్రస్తావిస్తారు. నా అభిప్రాయం ఏమిటంటే ఇద్దరూ తమతమ స్థానం నిలబెట్టుకుని, అవసరమైన విషయాలనే ప్రస్తావించారు" అని రేణుకా చౌదరి అన్నారు. ఎవరూ మంచి వక్త? అని అడితే పోల్చడానికి ఆమె నిరాకరించారు. 'వారు ఇద్దరూ చాలా భిన్నమైన వ్యక్తులు.. అందువల్ల ఒకరు మంచివారు లేదా చెడ్డవారు అని చెప్పడం సరైంది కాదు' అని రేణుకా చౌదరి పునరుద్ఘాటించారు.

వందేమాతరంపై పార్లమెంట్‌లో సోమవారం జరిగిన చర్చలో ప్రియాంక గాంధీ వాద్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రసంగానికి అనూహ్య స్పందన లభించింది. రాహుల్ గాంధీ తన సోదరి ప్రసంగంపై ప్రశంసలు కురిపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహా బీజేపీ నాయకుల చేసిన వ్యాఖ్యలకు పాయింట్ల వారీగా కౌంటర్ ఇచ్చారు.

# కేంద్ర కేబినెట్ భేటీ.. సంచలన నిర్ణయాలివే..

11. మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్ (%మీవీజు%)లకు బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు లభించేందుకు వీలుగా రూ.15,000 కోట్లతో కొత్త క్రెడిట్ గ్యారెంటీ పథకానికి గ్రీన్ సిగ్నల్
12. దేశంలోని డిజిటల్ మౌలిక సదుపాయాలను రక్షించడనాకి సైబర్ దాడులను నిరోధించడానికి సైబర్ సెక్యూరిటీ పాలసీకి ఆమోదం.
13. సెమీకండక్టర్ తయారీని ప్రోత్సహించేందుకు రూ.12,000 కోట్లు కేటాయింపు. కొత్త సెమీకండక్టర్ తయారీ కర్మాగారాలను నెలకొల్పే సంస్థలకు ఆర్థిక సహాయం పెంపు.
14. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద అదనంగా 1.5 కోట్ల గృహాలను నిర్మించడానికి ఆమోదం
15. చిన్న ఉపగ్రహాలను ప్రయోగించడానికి వీలుగా తమిళనాడులోని కులశేఖరపట్నం వద్ద కొత్త ప్రయోగ వేదిక (%ఖుబఅఎష్ట్రఖుఽ%) నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్
16. 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమాన్ని రక్షణ రంగంలో బలోపేతం చేయడానికి, రక్షణ రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల(%ఖీణ×%) పరిమితి పెంపు
17. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం వైద్య సేవలను అందించడానికి నేషనల్ టెలి-మెడిసిన్ నెట్‌వర్క్ ఏర్పాటుకు ఆమోదం
18. నీటిపారుదల పథకాలకు జాతీయ మిషన్ ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. 50 ప్రధాన, మధ్యస్థ నీటిపారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయడానికి రూ.35,000 కోట్లతో ఒక కొత్త జాతీయ మిషన్‌ను ప్రారంభించేందుకు కేబినెట్ లైన్ క్లియర్ చేసింది.
19. భారత్ నెట్ ప్రాజెక్ట్ కింద ఇంటర్నెట్ సేవలు. ఇందుకోసం అదనంగా రూ.8,000 కోట్ల నిధులు కేటాయింపు
20. రాష్ట్రాల ఆర్థిక బలోపేతం కోసం ప్రత్యేక ప్యాకేజీ. ఇందులో భాగంగా రాష్ట్రాలు తమ మూలధన పెంచుకోవడానికి.. వడ్డీ లేని రుణాల రూపంలో రూ.1.3లక్షల కోట్ల ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీకి గ్రీన్ సిగ్నల్

# మాజీ హెూం మంత్రి శివరాజ్ పాటిల్ కన్నుమూత

మీడియాకు తెలిపారు. అయితే పాటిల్‌కు కుమారుడు శైలేష్ పాటిల్, కోడలు అర్చన (బీజేపీ నాయకురాలు), ఇద్దరు మనమరాళ్లు ఉన్నారు.

భారత రాజకీయాల్లో.. శివరాజ్ పాటిల్ తన హుందా ప్రవర్తనకు, ఉన్నత వ్యక్తిత్వానికి ప్రసిద్ధి చెందారు. బహిరంగ ప్రసంగాలతో పాటువ్యక్తిగత సంభాషణల్లో కూడా ఆయన ఎప్పుడూ.. ఇతరులను విమర్శించేవారు కాదని పార్టీ నాయకులు గుర్తు చేసుకున్నారు. విపరీతంగా పుస్తకాలు చదివే ఈయన.. ఒక విషయం పూర్తిగా అధ్యయనం చేసిన తర్వాతే స్పష్టమైన ప్రసంగాన్ని ఇచ్చేవారని.. మరాఠీతో పాటు హిందీ, ఇంగ్లీష్ భాషలపై ఆయనకు మంచి పట్టు ఉండేదని వివరించారు. అంతేకాకుండా రాజ్యాంగపరమైన విషయాలపై ఆయనకున్న అసాధారణ పరిజ్ఞానమే ఆయన్ను ఆ కాలపు అత్యంత గౌరవనీయ పార్లమెంటేరియన్‌లలో ఒకరిగా నిలబెట్టిందని పార్టీ వర్గాలు తెలిపాయి. శివరాజ్ పాటిల్ భారత రాజకీయాల్లో అనేక కీలకమైన, అత్యున్నత పదవులను అలంకరించారు. 2004 నుంచి 2008 వరకు కేంద్ర హెూం మంత్రిగా పని చేశారు. అంతకుముందు 1991 నుంచి 1996 వరకు 10వ లోక్‌సభ స్పీకర్‌గా గౌరవప్రదంగా బాధ్యతలు నిర్వర్తించారు. పదవీ విరమణ తర్వాత కూడా 2010 నుంచి 2015 వరకు పంజాబ్ గవర్నర్‌గా, చండీగఢ్ కేంద్రపాలిత ప్రాంతానికి అడ్మినిస్ట్రేటర్‌గా కూడా సేవలు అందించారు.

1935 అక్టోబర్ 12న జన్మించిన పాటిల్.. లాతూర్ మున్సిపల్ కౌన్సిల్ చీఫ్‌గా తన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభించారు. 70వ దశకం ప్రారంభంలో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత ఆయన ఏడుసార్లు లాతూర్ లోక్‌సభ స్థానం నుంచి విజయం సాధించి కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని నాయకుడిగా మారారు. అయితే 2004 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి చెందిన రూపాయి పాటిల్ నిలంగేకర్ చేతిలో ఆయన ఓటమి పాలయ్యారు. కానీ ఆ తర్వాత ఆయన్ను రాజ్యసభ ఎంపీగా నామినేట్ చేసి మంత్రి పదవిని కట్టబెట్టారు. ఇలా దేశానికి విశిష్ట సేవలు అందించిన ఆయన తాజాగా మృతి చెందడంతో.. దేశవ్యాప్తంగా రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు.

# పల్లెల నుంచే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్: కేటీఆర్

రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు. రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పడ్డ కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు.పదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# యూపీ మాజీ సీఎం అఖిలేశ్ పర్యటన.. ఎవరెవర్ని కలిశారంటే..

పలికారు. ఈ సందర్భంగా కేటీఆర్, హరీష్ రావుతో భేటీ అయ్యారు. తెలంగాణ తాజా రాజకీయ అంశాలపై నేతలంతా చర్చించారు.

అనంతరం హైదరాబాద్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్దకు చేరుకున్న అఖిలేశ్.. యాదవ సంఘాల సమ్మేళన కార్యక్రమంలో పాల్గొన్నారు. వేర్వేరు పార్టీల్లో ఉన్నా యాదవులంతా ఒక్కటేనని ఈ సందర్భంగా ఆయన చెప్పారు. రాజకీయాలకు అతీతంగా అందరం కలుసుకున్నట్లు చెప్పుకొచ్చారు. సదర్ సమ్మేళనానికి గొప్పగా ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. యూపీలో బీజేపీని వెనక్కి నెడుతున్నామని.. ఏపీ సపోర్ట్ లేకపోతే కేంద్రంలో బీజేపీ వచ్చేది కాదని అఖిలేష్ యాదవ్ తెలిపారు.

# ఒక రోజు సీఎం అవుతా : కవిత

వస్తుందని.. తనకూ ఎప్పుడో ఒకసారి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

తాను కూడా ఏదో ఒక రోజు సీఎం అవుతానని ధీమా వ్యక్తం చేశారు కవిత. తనపై ఆరోపణలు చేసిన వారికి లీగల్ నోటీసులు పంపనున్నట్లు తెలిపారు. అలాగే కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తనపై చేసిన ఆరోపణలపై కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే బీఆర్ఎస్ పార్టీకి చెందిన టీ న్యూస్ ఏమైనా సోషల్ మీడియా అనుకున్నారా? లేక శాటిలైట్ ఛానెల్ అనుకున్నారా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. అసలు ఆ విషయం గుర్తుందా? అంటూ ఆ ఛానెల్ యాజమాన్యాన్ని సూటిగా ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆరోపణలు చేస్తే.. చెక్ చేసుకోవాలా, లేదా? అంటూ ఆ మీడియాను సూటిగా నిలదీశారు. వారం రోజుల్లోగా క్షమాపణలు చెప్పాలని లేదంటే కోర్టుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు.

తనతోపాటు తన భర్తపై భూకబ్జా ఆరోపణలు చేస్తున్నారంటూ మండిపడ్డారు. రాజకీయాలను అడ్డం పెట్టుకుని తాము దోచుకోలేదన్నారు. గత పదేళ్లలో ఎప్పుడైనా సాయం కోసం తన భర్త మీ వద్దకు వచ్చారా? అని బీఆర్ఎస్ నేతలను కవిత సూటిగా ప్రశ్నించారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో ఒక్క రూపాయి కూడా సంపాదించలేదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు అక్రమాలకు పాల్పడి.. వాటిని తనపై వేయాలను కోవడం సరైన పద్ధతి కాదని అభిప్రాయపడ్డారు. ఇష్టానుసారంగా మాట్లాడితే తాటా తీస్తానంటూ కవిత ఘాటుగా స్పందించారు.

# మెస్సీతో మ్యాచ్ తగ్గేదే లేదంటున్న రేవంత్ రెడ్డి

**ఉప్పల్, డిసెంబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** ఫుట్ బాల్ దిగ్గజం మెస్సి మ్యాచ్ కై రానుండడంతో హైదరాబాద్ లో సందడి మొదలైంది. నగరంలో ఎక్కడ చూసినా మెస్సి, సీఎం రేవంత్ బ్యానర్లే, స్వాగత వేదికలు దర్శనమిస్తున్నాయి . ఈ నెల 13న ఫుట్ బాల్ మ్యాచ్ జరిగే ఉప్పల్ లోని అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం చుట్టూ మాజీ స్టేట్ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ, యువ కాపు నాడు వైస్ ప్రెసిడెంట్ గడ్డం రవి ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లు అట్రాక్ట్ చేస్తున్నాయి. ప్రముఖులను ఆహ్వానిస్తూ ఏర్పాటు చేసిన ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ కావాలని గడ్డం రవి ఆకాంక్షించారు. ఫుట్బాల్ అభిమానులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మ్యాచ్ ఆడుతుండడంతో మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీలు రాజ్యసభ సభ్యులు మాజీ ఎమ్మెల్యేలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరుకాను ఉండడంతో రాచకొండ సిపి సుధీర్ బాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు




# ఉప్పల్ డివిజన్ ను బీరప్ప గడ్డగా మార్చడానికి వ్యతిరేకించిన బి ఆర్ ఎస్ నాయకులు

### ఉప్పల్ డిప్యూటీ కమిషన్ ను కలిసి వినతి పత్రం అందజేసిన నేతలు



**ఉప్పల్, డిసెంబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** డిలిమిటెషన్ లో భాగంగా కొత్తగా ప్రకటించిన ఉప్పల్ సర్కిల్ డివిజన్ లో భౌగోళికంగా ఉన్న పాత ఉప్పల్ పేరును 24వ బీరప్ప గడ్డ డివిజన్ గా ప్రకటించడని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేశారు.ఉప్పల్ అస్తిత్వాన్ని ప్రశ్నర్థకం చేస్తూ ఉప్పల్ ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరారు.

ఉప్పల్ ప్రజల మనోభావాలకు అనుకూలంగా ఉప్పల్ ప్రజల అభిష్టం మేరకు ఏదైతే ఉప్పల్ పట్టణంలో దానిని ఉప్పల్ డివిజన్ గా ప్రకటించాలని, ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తూ ఉప్పల్ సర్కిల్ జిహెచ్ఎంసి కార్యాలయంలో అభ్యంతర సూచన పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# నాచారంలోని ఏ కాలనీ కూడా తార్నాక డివిజన్లో కలపొద్దు : సాయిజెన్ శేఖర్,బి.ఆర్.ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు



**ఉప్పల్, డిసెంబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** గ్రేటర్ హైదరాబాద్ ను 300 డివిజన్లుగా విభజించిన తర్వాత నాచారం డివిజన్ ను మెయిన్ రోడ్డుకు ఒకవైపు హెచ్ఎంటి నగర్ కాలనీ అని మరొకవైపు నాచారం డివిజన్ అని రెండు డివిజన్లుగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో హెచ్ఎంటి కాలనీ డివిజన్ పాత నాచారం బౌండరీలతో ఉండటంతో ఎలాంటి ఇబ్బంది లేదు.కానీ పాత నాచారం డివిజన్లో ఉన్నటువంటి కొన్ని కాలనీలు తార్నాకలోకి వెళ్లినట్లుగా తెలుస్తుందని వాటన్నింటినీ పూర్వ నాచారం డివిజన్లోని అన్ని కాలనీలను కొత్తగా ఏర్పడ్డ నాచారం డివిజన్లోనే ఉంచాలని జిహెచ్ఎంసి ఏర్పాటుచేసిన అభ్యంతరాల డెస్క్ కు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేఖర్ శుక్రవారం వినతిపత్రం అందజేయడం జరిగింది. ఉప్పల్ శాసనసభ్యులు శ్రీ బండారి లక్ష్మారెడ్డి తో కలిసి జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ని కలిసి ఇదే విషయమై తెలియజేసినట్లు చెప్పారు. దానికి జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి నాచారం లో నుండి ఏ ఒక్క కాలనీ కూడా తార్నాకకు పోకుండా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.

# బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చి తీరుతామన్న మహేశ్ కుమార్ గౌడ్



బీసీలకు రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేస్తామని, ఎవరూ ఆత్మహత్యలకు పాల్పడవద్దని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం చూపలేవని ఆయన అన్నారు. యువత ఆవేశపూరిత నిర్ణయాలు తీసుకోవద్దని సూచించారు. బీసీ రిజర్వేషన్లను సాధించేందుకు కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.బీసీ రిజర్వేషన్ల అమలు కోసం ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఈశ్వరాచారి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్‌తో పాటు మంత్రి పొన్నం ప్రభాకర్, బీసీ కమిషన్ ఛైర్మన్ నిరంజన్, టీపీసీసీ సంవిధాన్ బచావో కమిటీ ఛైర్మన్ డా.వినయ్, కార్పొరేషన్ ఛైర్మన్ ఈరవత్రి అనిల్ తదితరులు ఈశ్వరాచారి కుటుంబాన్ని ఓదార్చారు.ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రకటించిన రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెక్కును కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతేకాకుండా, కుటుంబంలో ఒకరికి కాంట్రాక్ట్ ఉద్యోగం, ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేస్తున్నట్లు మహేశ్ కుమార్ గౌడ్ ప్రకటించారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలులో అన్యాయం జరిగిందంటూ ఈశ్వరాచారి ఇటీవల ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు తీన్మార్ మల్లన్న కార్యాలయం ముందు రహదారిపై పెట్రోలు పోసుకుని నిప్పంటించుకున్నాడు. తీవ్రంగా గాయపడిన ఈశ్వరాచారిని గాంధీ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు

# ధర్మగడ్డ తండా గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన సర్పంచ్ అభ్యర్థి చందన దేవేందర్

*మీ అమూల్యమైన ఓటు బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి చందన దేవేందర్ నాయక్*





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం ధర్మగడ్డ తండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా చందన దేవేందర్ నాయక్ బ్యాటు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని డప్పు చప్పులతో కోలాట బృందంతో బయలుదేరి ఇంటింటి ప్రచారం నిర్వహించి బ్యాటు గుర్తుకు ఓటు వేయాలని ధర్మ గడ్డ తండ గ్రామ ప్రజలను కోరారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి . తెలంగాణ రాష్ట్ర టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి . ఆదేశాల మేరకు. ధర్మగడ తండా గ్రామ పంచాయతీ అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామంలోని కనీసం మోరీలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని. ఇంకా కొన్ని సీసీ రోడ్డు లేక గ్రామ ప్రజలు ఇబ్బంది పడుతున్నారని. రాత్రిపూట బయటకు వెళ్లాలంటే స్తంభాలకు లైట్లు లేక ఇబ్బంది పడుతున్నారు. ఇంకా గ్రామాల్లో సమస్యలు ఉన్నాయి. గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి మీ అమూల్యమైన బ్యాటు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం సంక్షేమ పథకాల ప్రవేశపెట్టారని . పేద ప్రజల కోసం సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు,తదితరులు,పాల్గొన్నారు ,

# కబ్జాదారుల నుంచి 10 ఎకరాలను స్వాధీనం చేసుకున్న హైడ్రా

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో అత్యంత విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా అధికారులు కబ్జాదారుల నుంచి కాపాడారు. బాచుపల్లి మండలం నిజాంపేట గ్రామ పరిధిలోని సర్వే నంబర్ 191లో ఉన్న 10 ఎకరాల భూమిని హైడ్రా గురువారం స్వాధీనం చేసుకుంది. మార్కెట్ విలువ ప్రకారం ఈ భూమి ధర సుమారు రూ. 750 కోట్లకు పైగా ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.కొంతకాలంగా ఈ ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకుంటున్నారని స్థానికుల నుంచి ఫిర్యాదులు అందాయి. దీంతో రంగంలోకి దిగిన హైడ్రా బృందం, రెవెన్యూ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టింది. విచారణలో భూ కబ్జా వాస్తవమేనని నిర్ధారించుకున్న తర్వాత చర్యలకు ఉపక్రమించింది.హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ ఆదేశాల మేరకు ఈ ఆపరేషన్ చేపట్టారు. ఆక్రమణల తొలగింపులో భాగంగా, అక్కడ ఉన్న శాశ్వత నివాసాలకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా, తాత్కాలికంగా నిర్మించిన షెడ్లు, ప్రహరీ గోడలను అధికారులు కూల్చివేశారు.అనంతరం, స్వాధీనం చేసుకున్న 10 ఎకరాల భూమి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. ఇది ప్రభుత్వ భూమి అని స్పష్టం చేస్తూ హెచ్చరిక బోర్డులను సైతం ఏర్పాటు చేసి, భూమికి పూర్తిస్థాయిలో రక్షణ కల్పించారు.

# సింగరాజు పల్లి గ్రామ స్థానిక ఎన్నికల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన ఉషా దయాకర్ రావు

*కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఉష దయాకర్ రావు గ్రామ ప్రజలకు తెలియజేశారు*





**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి కత్తుల రమ్య సోమిరెడ్డి కత్తెర గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఉష దయాకర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించి కత్తెర గుర్తుకు ఓటు వేయాలని గ్రామ ప్రజలకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉష దయాకర్ రావు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా గ్రామ పంచాయతీ ఎక్కడ అభివృద్ధి చేయలేదని. గ్రామాలు అభివృద్ధి చేసిన ఘనత మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ది అని అన్నారు. ప్రతి గ్రామాలలో దయాకర్ రావు పేద ప్రజలకు అదుకున్నాడని. అధికారం లేకున్నా గ్రామాలలో సర్పంచ్ లాను గెలిపించుకుంటే ప్రతి సర్పంచ్ కు అండగా ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని. బిఆర్ఎస్ పార్టీ నాయకులు బెదిరిస్తే వారికి తగిన మూల్యం తప్పదని హెచ్చరించిన ఉషా దయాకర్ రావు. ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు సుందర్ రాం రెడ్డి. గ్రామ పార్టీ అధ్యక్షుడు. బిఆర్ఎస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం యూత్ అధ్యక్షుడు గడ్డం రాజు.బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు, పాల్గొన్నారు,

# బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బస్వ ఎలేంద్ర

బ్యాట్ గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలి మాజీ మంత్రి సతీమణి ఉషా దయాకర్ రావు

సీతారాంపురం గ్రామ ప్రజలకు బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని తెలిపిన ఉషా దయాకర్ రావు



**దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)** దేవరుప్పుల మండలం సీతారాంపురం బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన బస్వ ఏలేంద్ర వెంకన్న బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించిన మాజీమంత్రి ఎర్రబెల్లి సతీమణి ఉషా దయాకర్ రావు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. సీతారాంపురం గ్రామంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కనపడుతుందని తెలిపారు. గ్రామాన్ని అభివృద్ధి చేయాలంటే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని బస్వ ఎలేంద్ర బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని తెలిపారు. గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీది అని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలలో ఏ ఒక్క పని కూడా చేయలేదని ప్రజలకు తెలిపారు. సర్పంచ్ ని గెలిపిస్తే మాజీమంత్రి దయాకర్ రావు అండగా ఉంటాడని. మీ అమూల్యమైన ఓటు బ్యాటు గుర్తుకు వేసి గెలిపించుకోవాలని అన్నారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పిన విధంగా కాంగ్రెస్ వస్తే కష్టాలు వస్తాయని ముందే చెప్పాడు. ఆ కష్టాలు పోవాలంటే గ్రామ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో. బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు పల్ల సుందర్ రాంరెడ్డి. మాజీ ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేష్. బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకులు,కార్యకర్తలు, గ్రామ యూత్ ,భారీ ఎత్తున ప్రజలు. తదితరులు, పాల్గొన్నారు,

# సీతారామ కాలనీలో 55 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్

**-ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కార్పొరేటర్ బన్నాల**





**ఉప్పల్, డిసెంబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** చిల్కానగర్ డివిజన్లోని సీతారామ కాలనీలో 55 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్ పనులను శుక్రవారం చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అధికారులతో కలిసి పర్యవేక్షించారు.అనంతరం కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మాట్లాడుతూ చిల్కానగర్ డివిజన్లో సుమారు 110 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశామని సీతారామ కాలనీలో దాదాపు 95 శాతం పనులను పూర్తయ్యాయని ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీనే నెరవేర్చుకుంటూ ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి. ఈ. వినీల్ గౌడ్, ఏ. ఈ. రాధిక, వర్క్ ఇన్స్పెక్టర్ కేదార్ ,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, సీతారామ కాలనీ అధ్యక్షులు గూడూరు రమేష్ గౌడ్, నాయకులు రామాంజనేయులు,అంజిరెడ్డి, నర్సిరెడ్డి ,బల్లెం వేణుమాధవ్, నాగేశ్వరరావు, మధు, హరిబాబు, బంటి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు : నీలం మధు ముదిరాజ్..

నల్లవల్లి సర్పంచ్, కానుకుంట వార్డ్ సభ్యులకు ఘన సన్మానం..గ్రామపంచాయతీ ఎన్నికల్లో నమ్మి ఓటేసి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామానికి అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందిస్తూ అండగా నిలబడాలని నూతన సర్పంచ్ లు, వార్డ్ సభ్యులకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ సూచించారు.గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామ పంచాయతీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ ఎన్ఎంఆర్ యువసేన అభ్యర్థిగా ఘనవిజయం సాధించిన నల్లవల్లి నూతన సర్పంచ్ కోర్వి రాణి సురేష్ మరియు కానుకుంట వార్డ్ సభ్యులు శుక్రవారం నీలం మధును చిట్కుల్లోని ఆయన క్యాంపు కార్యాలయంలో గ్రామస్థులతో కలిసి శాలువతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు, ఈ సందర్భంగా వారిని నీలం మధు ఘనంగా సన్మానించారు, గ్రామ ప్రజల ఆదరాభిమానాలు గెలుచుకుని సర్పంచ్ గా విజయం సాధించినందుకు ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్యకర్త నుంచి నాయకులుగా ప్రస్థానం ప్రారంభిస్తున్న ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ కోసం ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన ప్రతి ఒకరికి గుర్తింపు దక్కుతుందని భరోసా ఇచ్చారు. పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచులు, వార్డ్ మెంబర్లు గ్రామాభివృద్ధికి పాటుపడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను విరివిగా ప్రజల్లోకి తీసుకెళ్తూ రాబోయే ఎంపీటీసీ, జడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నల్లవల్లి వార్డ్ సభ్యులు నర్సింలు స్వరూప, కానుకుంట వార్డ్ సభ్యులు పోతురాజు నవీన్, ఎల్లబోయిన ప్రేమ్ దాస్, ఏళ్లబోయిన నాగరాజు, ఎర్రోల నరేష్ బాబు, కాంగ్రెస్ శ్రేణులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రశాంతంగా నిర్వహించాలి

రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్న మండలాలకు సంబంధించి సిబ్బంది మూడవ విడత ర్యాండమైజేషన్ కార్యక్రమాన్ని శుక్రవారం గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకురాలు కొర్ర లక్ష్మి సమక్షంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ చాంబర్లో నిర్వహించడం జరిగింది. ఈ నెల 14న మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడవిదేవులపల్లి, అనుముల, దామరచర్ల, మాడుగులపల్లి, మిర్యాలగూడ, నిడమనూరు, పెద్దవూర, తిరుమలగిరి సాగర్, త్రిపురారం, వేములపల్లి మండలాల్లోని 2418

# వంతెన.. తప్పనున్న యాతన



## చంపావతి నదిపై మినీ బ్రిడ్జి నిర్మాణానికి నిధులు
## – రూ.6.50 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
## – పనుల వేగవంతానికి చర్యలు
## – నెరవేరనున్న ఎనిమిది గ్రామాల ప్రజల కల

**నమస్తే హైదరాబాద్ :** గజపతినగరం, డిసెంబరు 12 : వర్షా కాలం వచ్చిందంటే వారికి బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోతాయి. మూడు నెలల పాటు ఇళ్లకు పరిమితం కావాల్సిందే. అత్యవసర సమయాల్లో చంపావతి నదిని దాటాలంటే ప్రాణాలను అరచేతిలో పెట్టు కోవాల్సిందే. వరద తగ్గితే తాటి వాసాలు వేసుకొని దాని మీద నుంచి నదిని దాటాల్సిన పరిస్థితి. ఆ ఊర్లు పుట్టిన నాటి నుంచి నేటివరకూ ఇదే దుస్థితి. అయితే, వారి కష్టాలు త్వరలో తీరనున్నాయి. ఎన్నో ఏళ్లనాటి కల నెరవేరబోతుంది. చంపావతి నదిపై వంతెన నిర్మాణానికి కూటమి ప్రభుత్వం రూ.6.50కోట్లు మంజూరు చేసింది. దీంతో ఎనిమిది గ్రామాల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇదీ పరిస్థితి..మండలంలోని మర్రివలస, సారవలస, సిగడంవలప, రావివలస, యర్రగుడ్ల, మల్లునాయుడు వలస, పనుకువలస, ఎర్రాడవలస గ్రామాలకు చెందిన ప్రజలు బయటకు ప్రాంతాలకు వెళ్లాలంటే చంపావతి నదిని దాటాలి. అయితే, నదిపై వంతెన లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో వారి బాధలు వర్ణణాతీతం. వేసవిలో నీటి ప్రవాహం తక్కువగా ఉంటుంది కనుక నదిలోకి రాకపోకలు సాగిస్తుంటారు. వర్షా కాలంలో మాత్రం నీటి ఉధృతి కారణంగా ఆయా గ్రామాల ప్రజలు ఇళ్లకే పరిమితమవుతుంటారు. అత్యవసర సమయాల్లో ఈ గ్రామాలకు 108 వాహనం కూడా రాని పరిస్థితి నెలకొంటుంది. ఉద్యోగులు కూడా ఆయా గ్రామాలకు వెళ్లేందుకు తీవ్ర అవస్థలు పడుతుంటారు. నదిని దాటేందుకు మర్రివలస వద్ద తాటివాస (దుంగ)ను ఏర్పాటు చేశారు. దీని మీద గుండా నడిచి నదిని దాటుతుంటారు. ఏ మాత్రం పట్టుతప్పినా నీటిలో కొట్టుకుపోతారు. ఈ సమయంలో ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. వంతెనను నిర్మించాలని ఎన్నో ఏళ్లుగా స్థానికులు కోరుతున్నా పట్టించుకున్న నాథుడే లేదు. గతంలో ఎంతో మంది నాయకులు వచ్చి హామీలు ఇవ్వడమే తప్పా ఆచరణలో మాత్రం శూన్యం. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో ఏఎంసీ చైర్మన్ పీవీవీ గోపాలరాజు, టీడీపీ మండల అధ్యక్షుడు గంట్యాడశ్రీదేవి, నాయకులు శీరంరెడ్డి రామ్‌కుమార్, ప్రదీప్‌కుమార్, ఆయాగ్రామాల పెద్దలు కలిసి ఇటీవల సంబరాలు జరుపుకొన్నారు.వైసీపీ నిర్లక్ష్యం..

గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2018లో కొనిస, పట్రువాడ, మర్రివలస వద్ద మినీ వంతెనల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. అప్పటి ఎమ్మెల్యే కేఏ నాయుడు విన్నపం మేరకు అప్పటి మంత్రి నారా లోకేశ్ కొనిస గ్రామం వద్ద జరిగిన సభలో పాల్గొని నిధులు మంజూరు చేశారు. కొనిస వంతెనకు రూ.5కోట్లు, పట్రువాడ వంతెనకు రూ.4.30కోట్లు, మర్రివలస వంతెన నిర్మాణా నికి రూ.5.20కోట్లను మంజూరు చేశారు. అయితే, కొనిస వంతెన పనులు వెంటనే పూర్తయ్యాయి. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం పట్రువాడ వంతెనను 2022లో పూర్తి చేసింది. కానీ, మర్రివలస బ్రిడ్జిని తీవ్ర నిర్లక్ష్యం చేసింది. ఐదేళ్ల పాటు కాలయాపన చేయడంతో నిధులు మురుగుపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత మర్రివలస వంతెనకు రూ. 6.50కోట్లు మంజూరయ్యాయి.

ఫిబ్రవరిలో టెండర్లు పిలుస్తాం

రెండు నెలల కిందట దత్తి గ్రామంలో జరిగిన పించన్ల పండగ కార్యక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి నియోజకవర్గ సమస్యలను తీసుకెళ్లాను. ఆయన స్పందించి మర్రివలస మినీ వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్‌కు మా నియోజకవర్గ ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నదిలో వరద తగ్గుముఖం పట్టిన తరువాత, వచ్చే ఏడాది ఫిబ్రవరిలో వంతెన పనులకు టెండర్లు పిలుస్తాం. పనులు వేగవంతంగా జరిగేలా చర్యలు తీసుకుంటాం.

– కొండపల్లి శ్రీనివాస్, మంత్రి

ఆనందంగా ఉంది

వంతెన లేక మేము పడిన కష్టాలు అన్నీ ఇన్నీకావు. పిల్లల చదువులకు, ఆసుపత్రికి వెళ్లాలన్నా ఎన్నో ఇబ్బందులు పడ్డాం. ఇన్నాళ్లకు వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం ఆనందంగా ఉంది.

–శీలం అప్పలనాయుడు, మర్రివలస

మా కష్టాలు పిల్లలకు రాకూడదు

చంపావతి నదిని దాటేందుకు మేము అనేక కష్టాలు పడ్డాం. మా కష్టాలు మా పిల్లలకు రాకూడదు. వంతెన కోసం ఎన్నో ఏళ్లుగా నాయకులు, అధికారులను కోరుతున్నా పట్టించుకోలేదు. ఇన్నాళ్లకు మోక్షం కలిగింది. వంతెన నిర్మాణం పూర్తి చేసి ఎనిమిది గ్రామాల ప్రజల కష్టాలను తీర్చాలి.

# చంద్రబాబుపై గుడివాడ అమర్నాథ్ విమర్శలు

సీఎం చంద్రబాబుపై మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తీవ్ర విమర్శలు గుప్పించారు. విశాఖను గ్రోత్ ఇంజిన్‌గా వైఎస్ జగన్ ప్రకటించారని, 2014లో చంద్రబాబు ఎందుకు గుర్తించలేదని ప్రశ్నించారు. ఇన్ఫోసిస్, టీసీఎస్ వంటి పరిశ్రమలు జగన్ కృషి వల్లే వచ్చాయని తెలిపారు. గుజరాత్‌లో లూలూ సంస్థ ఎకరా భూమి కోట్లాది రూపాయలకు కొనుగోలు చేస్తుంటే, ఏపీలో తక్కువ ధరకు ఇస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వలేకపోతోందని, ప్రకటనల్లో లోకేష్‌ను ప్రమోట్ చేయడానికే ప్రభుత్వ నిధులు వాడుతున్నారని విమర్శించారు.



# ఉప్పల్ నియోజకవర్గం అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు

*సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు, జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు సూచనలతో నిధులు మంజూరు*
*–జీహెచ్‌ఎంసీ కమిషనర్ ను కలిసి నిధులు మంజూరు చేయించిన మందుముల పరమేశ్వర్ రెడ్డి*

**ఉప్పల్, డిసెంబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ నియోజకవర్గానికి మరో సారి భారీగా నిధులు మంజూరు అయ్యాయి. ఉప్పల్ నియోజకవర్గంలోని 10 డివిజన్లకు రూ.10 కోట్ల నిధులు వచ్చాయి.సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో జిల్లా ఇంఛార్జి మంత్రి శ్రీధర్ బాబు సూచనలతో ఏకకాలంలో వివిధ అభివృద్ధి పనులకు రూ.10 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి.సీఎం, మంత్రి ల సహకారంతో ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి జీహెచ్‌ఎంసీ కమిషనర్ కర్ణన్ ను కలిసి రూ.10 కోట్ల నిధులకు ఆమోద ముద్ర వేయించారు.

ఖకాప్రా సర్కిల్‌లో

కాప్రా డివిజన్‌లోని కందిగూడలో రూ.15 లక్షలతో సీసీ నిర్మాణం,కాప్రా డివిజన్‌లోని హస్తినాపురికాలనీలో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,కాప్రా డివిజన్‌లోని సాయిబాబా ఆఫీసర్స్ కాలనీలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,

కాప్రా డివిజన్‌లోని హెచ్‌ఎంటీ కాలనీలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,కాప్రా డివిజన్ సాకేత్‌కాలనీలోని శ్రీయుగ ఎన్‌క్లేవ్ ప్రాంతంలో రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని సౌత్ కమలానగర్‌లో రూ.27.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,ఏఎస్‌రావునగర్ డివిజన్ సౌత్ కమలానగర్‌లోని సీనియర్ సిటిజన్ భవణానికి రూ.10 లక్షలతో కాంపౌండ్ వాల్ నిర్మాణం,

ఏఎస్‌రావునగర్ డివిజన్ ఎంఐజీ, ఎల్‌ఐజీ కాలనీలో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,

ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని మహేష్‌నగర్‌లో రూ.12.50 లక్షలతో ఓపెన్ జిమ్ ఏర్పాటు,

ఏఎస్‌రావునగర్ డివిజన్‌లోని మహేష్‌నగర్‌లో రూ.20 లక్షలతో సీవరేజ్‌లైన్ నిర్మాణం, చర్లపల్లి డివిజన్ రైలు విహార్ కాలనీ, విద్యా మారుతినగర్, శుభోదయ కాలనీలో రూ.80 లక్షలతో కమ్యూనిటీహాల్ నిర్మాణం,చర్లపల్లి డివిజన్‌లోని శుభోదయ, మీనాక్షీనగర్‌లలో రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,హెచ్‌బీకాలనీ డివిజన్ మంగాపురంకాలనీ, ఇందిరానగర్‌లో రూ.40 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,హెచ్‌బీకాలనీ డివిజన్ రాజీవ్‌నగర్, నవోదయనగర్, కైలాసగిరి కాలనీలలో రూ.40 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం,హెచ్‌బీకాలనీ డివిజన్ లోని అల్లూరి సీతారామరాజు విగ్రహం నుంచి కెనరా బ్యాంకు వరకు రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,మల్లాపూర్ డివిజన్ జనప్రియ టౌన్‌షిప్‌లో రూ.26 లక్షలతో కమ్యూనిటీహాల్ నిర్మాణం, విస్తరణ పనులు,మల్లాపూర్ డివిజన్ అన్నపూర్ణకాలనీలో రూ.20 లక్షలతో కమ్యూనిటీహాల్ నిర్మాణం, విస్తరణ పనులు,





మల్లాపూర్ డివిజన్ పాత ఊరులోని గాంధీ విగ్రహం ప్రాంతంలో రూ.34 లక్షలతో ఆర్‌సీసీ పైపులైన్, సీసీ రోడ్డు నిర్మాణం,మల్లాపూర్ డివిజన్ బ్రహ్మపురికాలనీలో రూ.20 లక్షలతో సీవరేజ్‌లైన్ నిర్మాణం,నాచారం డివిజన్ రాంరెడ్డినగర్‌లో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,నాచారం డివిజన్ రాఘవేంద్రనగర్‌కాలనీలో జాన్సన్ గ్రామర్ స్కూల్ ప్రాంతంలో రూ.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,

నాచారం డివిజన్ కౌండిన్యనగర్, రాంనగర్, ఇందిరానగర్ ప్రాంతాలలో రూ.20 లక్షలతో సీవరేజ్ పైపులైన్ నిర్మాణం,

ఉప్పల్ సర్కిల్‌లో

చిలుకానగర్ డివిజన్‌లోని చిలుకానగర్ గుట్ట ప్రాంతంలో రూ.34.25 లక్షలతో వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మాణం,చిలుకానగర్ డివిజన్ బీరప్పగడ్డలో రూ.15.75 లక్షలతో రామాలయం కమ్యూనిటీహాల్ నిర్మాణం,చిలుకానగర్ డివిజన్ చిలుకానగర్ గుట్ట ప్రాంతంలో రూ.30 లక్షలతో కురుమ సంఘం కమ్యూనిటీహాల్ నిర్మాణం,చిలుకానగర్ డివిజన్‌లోని ఇందిరానగర్, పాత కల్లు కాంపౌండ్ గల్లీలలో రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,హబ్సిగూడ డివిజన్‌లోని శ్రీనివాసపురంలో రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,హబ్సిగూడ డివిజన్‌లోని వెంకట్‌రెడ్డినగర్‌లో రూ.24.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,హబ్సిగూడ డివిజన్‌లోని రాంరెడ్డినగర్‌లో రూ.35.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం,హబ్సిగూడ డివిజన్‌లోని శ్రీనివాసపురంలో రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,రామంతాపూర్ డివిజన్‌లోని సత్యనారాయణ స్వామి ఆలయ ప్రాంతంలో రూ.60 లక్షలతో బాక్స్ డ్రైన్ నిర్మాణం,రామంతాపూర్ డివిజన్‌లోని భరత్‌నగర్ కమ్యూనిటీహాల్ కు రూ.20 లక్షలతో మరమ్మతులు,రామంతాపూర్ డివిజన్‌లోని గాంధీనగర్, వివేక్‌నగర్‌లలో రూ.20 లక్షలతో సీవరేజ్ లైన్ నిర్మాణం,ఉప్పల్ డివిజన్‌లోని శేషసాయినగర్‌లో రూ.45 లక్షలతో అంతర్గగత రోడ్ల నిర్మాణం,ఉప్పల్ డివిజన్‌లోని సౌత్ స్వరూప్‌నగర్, హన్మసాయినగర్‌లలో రూ.35 లక్షలతో కమ్యూనిటీ హాళ్ల బ్యాలన్స్ పనులు,ఉప్పల్ డివిజన్‌లోని చర్చికాలనీ, శ్రీరమణపురంలలో రూ.20 లక్షలతో నీటి సరఫరా, సీవరేజ్ పైపులైన్ల నిర్మాణం తదితర 36 అభివృద్ధి పనులు గాను నిధులు మంజూరైనట్లు పరమేశ్వర్ రెడ్డి వివరాలను వెల్లడించారు.

## రామంతపూర్ డివిజన్లో కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు





**ఉప్పల్, డిసెంబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** రామంతపూర్ డివిజన్‌లో కోటి 20 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి స్థానిక రామంతపూర్ కార్పొరేటర్ తో కలిసి శుక్రవారం శంకుస్థాపన చేశారు. శ్రీనగర్ కాలనీలో ఓపెన్ జిమ్, సీసీ రోడ్డు నిర్మాణం, భవాని నగర్‌లో స్ట్రామ్ వాటర్ డ్రెయిన్, వాసవి నగర్ రోడ్ నం- 2లో సీసీ రోడ్డు తదితర పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మరియు కార్పొరేటర్ ప్రారంభించారు.

డివిజన్ అభివృద్ధి కోసం ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను అందించడంలో ఎమ్మెల్యే, కార్పొరేటర్ చేస్తున్న నిరంతర కృషిని స్థానిక ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ రాజకీయాల కతీతంగా ఉప్పల్ నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. రామంతపూర్ డివిజన్ అభివృద్ధికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటర్ తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేసినట్లు వెల్లడించారు.

అనంతరం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు మాట్లాడుతూ ప్రజలు తన దృష్టికి తీసుకు వచ్చిన సమస్యలను 90 శాతం మేరకు పరిష్కరించినట్లు తెలిపారు. డివిజన్లోని అన్ని కాలనీలో దాదాపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తి చేసినట్లు వివరించారు. పెండింగ్ లో ఉన్న పనులకు సంబంధించి త్వరలోనే నిధులు కేటాయించాలని సంబంధిత అధికారులను కోరినట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో బండారు వెంకటరావు, పసుల ప్రభాకర్ రెడ్డి, గడ్డం సాయికిరణ్, రాంబ్రహ్మం, బాబు యాదవ్, తదితర నాయకులతో పాటు బిజెపి, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాలు 2027 తేదీలు ఖరారు

గోదావరి పుష్కరాల తేదీలు ఖరారయ్యాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా పుష్కరాల తేదీలను ఖరారు చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2027 సంవత్సరానికి వచ్చే గోదావరి పుష్కరాలు జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరిగేలా నిర్ణయించింది. మొత్తం 12 రోజులపాటు పుష్కరాలు కొనసాగనున్నాయని ఎండోమెంట్స్ శాఖ స్పష్టంచేసింది. జిల్లాల వారీగా ఏర్పాట్లు ప్రారంభించేలా సంబంధిత విభాగాలకు వెంటనే సూచనలు పంపింది.తేదీలను ఖరారు చేసిన టీటీడీ ఆస్థాన సిద్ధాంతి

తేదీల ఖరారులో తిరుమల తిరుపతి దేవస్థానాల ఆస్తాన సిద్ధాంతి శ్రీ థంగిరాల వెంకట కృష్ణ పూర్ణ ప్రసాద్ ఇచ్చిన అభిప్రాయం కీలకంగా నిలిచింది. పుష్కరాల ప్రవేశ%–%ప్రస్థాన ఘడియలను ఖచ్చితంగా నిర్ధారించేందుకు ఆయన చేసిన జ్యోతిష్య విశ్లేషణను ఎండోమెంట్స్ కమిషనర్ ప్రభుత్వానికి సమర్పించారు. ఆ నివేదికను పరిశీలించిన ప్రభుత్వం, పుష్కరాలు జూన్ 26 ఉదయం ప్రారంభమై జూలై 7తో ముగుస్తాయి అనే సిద్ధాంతి సూచనలను అంగీకరించింది. అనంతరం తేదీలపై స్పష్టమైన నిర్ణయానికి వచ్చింది.

ఏర్పాట్లపై ఫోకస్‌పుష్కరాల నిర్వహణకు సంబంధించి భద్రత, రవాణా, శానిటేషన్, నీటి సరఫరా, ఆరోగ్య సేవలు, యాత్రికుల వసతి ఏర్పాటు వంటి అంశాలపై విభాగాల మధ్య సమన్వయం కోసం త్వరలోనే సమావేశాలు

5లో

# విశాఖపట్నంలో 25 వేల ఉద్యోగాలు సృష్టించనున్న కాగ్నిజెంట్.



**నమస్తే హైదరాబాద్ :** విశాఖపట్నంలో తన సంస్థను బలోపేతం చేస్తూ, 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రముఖ ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ సంచలనాత్మక ప్రకటన చేశారు. ఈ ప్రకటన ఆంధ్రప్రదేశ్‌లోని ఐటీ రంగంలో కొత్త ఆవిష్కరణలకు దారితీస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఈ ఉద్యోగాలు వివిధ రంగాల్లోని యువతకు ప్రత్యేక అవకాశాలు అందించనున్నాయి. రవికుమార్ మాటలు ఆంధ్ర ఐటీ హబ్‌గా మారే అవకాశాన్ని మరింత బలపరుస్తున్నాయి. విశాఖపట్నంలో కాగ్నిజెంట్ సంస్థను స్థాపించడం తన సొంత ఇంటికి తిరిగి వచ్చినట్లు అనిపిస్తుందని సీఈఓ రవికుమార్ తన అభిమానాన్ని వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన పుష్కలిమలు చేకూర్చబడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. విశాఖలోని భౌగోళిక, మానవసంపద సౌలభ్యాలు ఈ సంస్థ విస్తరణకు ఆదర్శ స్థలంగా మారాయని ఆయన పేర్కొన్నారు. ఈ మౌలిక సదుపాయాలు దీర్ఘకాలికంగా ఐటీ రంగాన్ని బలోపేతం చేస్తాయని రవికుమార్ ఆశ్వాపించారు.

ముందుగా 8 వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తామని కాగ్నిజెంట్ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది, కానీ ఇప్పుడు ఆ అవకాశాలను మూడు రెట్లు పెంచి 25 వేలకు చేర్చడం గ్రామీణ యువతకు గొప్ప ఆనందాన్నిస్తోంది. ఈ పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన అందరూ అందుకునే సహకారం కీలకమైనదని సీఈఓ వివరించారు. ప్రభుత్వ ఇన్ఫ్రాస్ట్రక్చర్, ప్రోత్సాహకాలు ఈ విస్తరణకు ముఖ్య కారణాలుగా నిలుస్తున్నాయి. ఈ మార్పు ఆంధ్రలోని ఐటీ ఎకోసిస్టమ్‌ను మరింత డైనమిక్‌గా మారుస్తుందని నిపుణులు అభిప్రాయపడ్డారు.

సంస్థ భవనాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన సమావేశంలో రవికుమార్ ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఐటీ రంగ ప్రోత్సాహానికి తన ప్రభుత్వం అందిస్తున్న మద్దతును పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమం విశాఖను జాతీయ ఐటీ హబ్‌గా ఎదగడానికి కొత్త దిశానిర్దేశం చేస్తోంది. భవిష్యత్తులో మరిన్ని ఐటీ కంపెనీలు ఇక్కడికి వచ్చే అవకాశం ఉందని సమావేశంలో పాల్గొన్నవారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# కరోనా డ్యూటీలో మరణించిన ప్రైవేట్ వైద్యులకూ రూ.50 లక్షల బీమా పథకం: సుప్రీం కోర్టు



**నమస్తే హైదరాబాద్ :** కొవిడ్-19 మహమ్మారి సమయంలో ముందుండి పోరాడి ప్రాణాలు కోల్పోయిన వైద్యుల కోసం ప్రభుత్వం రూ.50 లక్షల బీమా పథకాన్ని తీసుకు వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇది ప్రభుత్వ వైద్యులకు మాత్రమే కాకుండా ప్రైవేటు వైద్యులు, ఆరోగ్య నిపుణులకు కూడా తప్పనిసరిగా వర్తిస్తుందని సుప్రీం కోర్టు గురువారం కీలక తీర్పు ఇచ్చింది.

బాంబే హైకోర్టు తీర్పును తోసిపుచ్చిన ధర్మాసనంజస్టిస్ పి.ఎస్. నరసింహ, జస్టిస్ ఆర్. మహాదేవన్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ చారిత్రక తీర్పును వెలువరించింది. లాక్‌డౌన్ సమయంలో క్లినిక్ తెరిచి, కొవిడ్ సేవలు అందిస్తూ.. 2020 జూన్‌లో మరణించిన ప్రైవేట్ ప్రాక్టీషనర్ డాక్టర్ బి.ఎస్. సర్గాడే భార్య దాఖలు చేసిన అప్పీల్‌పై విచారణ జరిగింది. అయితే డాక్టర్ సర్గాడే సేవలను ప్రభుత్వం అధికారికంగా 'రిక్విజేషన్' (విధుల్లోకి తీసుకోవడం) చేయలేదన్న కారణంతో ఆమె పిటిషన్‌ను బాంబే హైకోర్టు గతంలో కొట్టివేసింది. దీంతో ఆమె సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈక్రమంలోనే విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. బాంబే హైకోర్టు తీర్పును తప్పుబట్టింది. డాక్టర్లు, ఆరోగ్య నిపుణుల కుటుంబాలకు బీమా పథకాన్ని నిరాకరించడానికి.. అధికారిక నియామక పత్రాలు లేవనే చెప్పడం సరికాదని పేర్కొంది. మహమ్మారి విజృంభించిన సమయంలో.. అసాధారణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాలే తప్ప, ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత నియామక పత్రాలు డిమాండ్ చేయరాదని కోర్టు స్పష్టం చేసింది. ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ యోజన కింద బీమాను ప్రారంభించడం, డిస్పెన్సరీలను తెరిచి ఉంచాలని మున్సిపల్ శాఖ ఆదేశాలు ఇవ్వడం ద్వారా డాక్టర్ల సేవలను కోరినట్లే అవుతుందని ధర్మాసనం పేర్కొంది. ఈ పథకం ముందు వరుసలో ఉన్న వైద్య నిపుణులకు "దేశం మీతో ఉంది" అనే భరోసా ఇవ్వడానికి ఉద్దేశించబడింది అని కోర్టు వ్యాఖ్యానించింది.మహమ్మారి సమయంలో ఎదురైన ఒత్తిడిని అంగీకరిస్తూ.. "మా డాక్టర్లు, ఆరోగ్య నిపుణులు తగ్గని హీరోలుగా ఎదిగారు. సవాళ్లను ధైర్యంగా మార్చారు" అని కోర్టు కొనియాడింది. అయితే కింద ప్రయోజనం పొందాలంటే.. మరణించిన వ్యక్తి కొవిడ్-19 సంబంధిత విధులు నిర్వహిస్తుండగా ప్రాణాలు కోల్పోయారని నిరూపించడానికి విశ్వసనీయ ఆధారాలు సమర్పించాల్సిన బాధ్యత క్లెయిమ్‌ను దాఖలు చేసిన వారిపైనే ఉంటుందని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. వ్యక్తిగత క్లెయిమ్‌ల విశ్వసనీయతను సంబంధిత కార్యాలయాలు లేదా ఏజెన్సీలు పరిశీలిస్తాయని వివరించింది.

# అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుపై కీలక అప్‌డేట్

**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజధాని అమరావతి చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కు సంబంధించి కీలక అప్ డేట్ వచ్చింది. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం ఐదు జిల్లాల పరిధిలో చేపడుతున్న సంగతి తెలిసిందే. అయితే అన్ని జిల్లాల నుంచి 3ఏ ప్రతిపాదనలు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ వద్దకు చేరాయి. దీంతో అన్ని జిల్లాలకు సంబంధించిన 3ఏ నోటిఫికేషన్ వివరాలను జాతీయ రహదారుల సంస్థ అధికారులు పోర్టల్‌లో నమోదు చేశారు. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును గుంటూరు. కృష్ణా, ఏలూరు, పల్నాడు, ఎన్టీఆర్ జిల్లాల పరిధిలో నిర్మించనున్నారు.

ఈ నేపథ్యంలో ఆయా జిల్లాలకు సంబంధించిన 3ఏ వివరాలు ఇప్పటికే ఢిల్లీకి చేరాయి. ఎన్టీఆర్ జిల్లా వివరాలు మినహా మిగతా నాలుగు జిల్లాల 3ఏ వివరాలకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రోడ్లు,ఉపరితల రవాణా మంత్రిత్వ శాఖ ఆమోదించాయి. ఈ జిల్లాల వరకూ గెజిట్ నోటిఫికేషన్ కూడా ప్రచురించారు. ఎన్టీఆర్ జిల్లా వివరాలకు కూడా ఆమోదం లభిస్తే.. అభ్యంతరాలు తెలుసుకునేందుకు పత్రికా ప్రకటన జారీ చేస్తారు. సాధారణ ప్రజలు, ఆయా సర్వే నంబర్లలో ఉన్నవారి నుంచి ఏవైనా అభ్యంతరాలు వ్యక్తమయితే.. జేసీ విచారణ జరుపుతారు. అభ్యంతరాలు లేకపోతే అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు భూసేకరణ ప్రక్రియ చేపట్టే అవకాశాలు ఉన్నాయి.

మరోవైపు అమరావతి ఔటర్ రింగ్ రోడ్డును 190 కిలోమీటర్ల మేర ఆరు వరుసలుగా నిర్మించనున్నారు, ప్రాజెక్ట్ వ్యయం రూ.24,791 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. ఐదు జిల్లాల పరిధిలోని 23 మండలాలలో ఉన్న 121 గ్రామాల మీదుగా అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు వెళుతోంది. అలాగే కోల్‌కతా- చెన్నై నేషనల్ హైవే నుంచి ఓఆర్ఆర్‌కి



దక్షిణం, తూర్పు దిశల మధ్యలో రెండు లింక్ రోడ్లు నిర్మిస్తారు. చెన్నై- కోల్‌కతా నేషనల్ హైవేలో.. విజయవాడ బైపాస్ మొదలయ్యే కాజ వద్ద నుంచి తెనాలి వద్ద ఉన్న.. నందివెలుగు వరకు 17 కిలోమీటర్ల మేర అనుసంధాన రహదారిని నిర్మించనున్నారు. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు కోసం నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు ఇప్పటికే సమగ్ర ప్రాజెక్ట్ నివేదిక సిద్ధం చేశారు. మొత్తం 12 ప్యాకేజీలుగా అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని నిర్ణయించారు.

# కొత్త రేషన్ కార్డులు పొందటం ఇప్పుడు చాలా ఈజీ....






**నమస్తే హైదరాబాద్ :** కేంద్ర ప్రభుత్వాలు మొదలుకొని.. రాష్ట్ర ప్రభుత్వాల వరకూ సంక్షేమ పథకాల ఏవైనా సరే.. రేషన్ కార్డు అనేది ప్రామాణికంగా మారిపోయింది. పేద కుటుంబాలకు ప్రభుత్వాలు వీటిని జారీ చేస్తుంటాయి. బియ్యం కార్డుల ఆధారంగా ఆ కుటుంబం ఆదాయాన్ని అంచనా వేసి.. వారికి ప్రభుత్వ పథకాల లబ్ధిని, ప్రయోజనాలను అందిస్తూ ఉంటారు. అయితే కొత్త రేషన్ కార్డులు పొందాలంటే అదో ప్రహసనం. ఏళ్లకు ఏళ్లు గడిస్తే కానీ కొత్త రేషన్ కార్డుల కోసం ప్రభుత్వాలు దరఖాస్తులు స్వీకరించేవి కావు.

అలాగే కొత్తగా పెళ్లైన జంటలకు కొత్త బియ్యం కార్డు కావాలన్నా, పిల్లలను బియ్యం కార్డులలో చేర్చాలన్నా కూడా అధికారుల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితులు ఉండేవి. అయితే ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. రేషన్ కార్డుల జారీని నిరంతర ప్రక్రియ చేసింది ఏపీ ప్రభుత్వం. కొత్త రేషన్ కార్డుల కోసం ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునేలా ఏర్పాట్లు చేసింది. ఇందుకోసం గ్రామ, వార్డు సచివాలయాల్లో కొత్త వ్యవస్థను అందుబాటులోకి తెచ్చారు. కొత్త రేషన్ కార్డుల దరఖాస్తుల ప్రక్రియను డిజిటల్ సహాయకులకు అప్పగించారు.

ఇక కొత్తగా పెళ్లైన జంటలు.. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలంటే.. గతంలో చాలా పెద్ద తతంగం ఉండేది. కానీ ఇప్పుడా బాధ తప్పింది. భార్యాభర్తల ఆధార్ కార్డు వివరాలుతో పాటుగా భర్త పాత రేషన్ కార్డు, వివాహ ధ్రువీకరణ పత్రం ఉంటే సరిపోతుంది. ఈ పత్రాలను తీసుకుని సమీపంలోని సచివాలయానికి వెళ్తే అక్కడ ఉండే డిజిటల్ సహాయకులు వెబ్‌సైట్‌లో మ్యారేజీ స్ప్లిట్ ఆప్షన్ కింద నమోదు చేస్తారు. అనంతరం వారికి ఓ నంబరు కేటాయిస్తారు. ఆ నంబర్ ఆధారంగా ఈకేవైసీ ప్రక్రియ చేపడతారు. ఆ తర్వాత అక్కడి నుంచి స్థానిక వీఆర్వో, తహసీల్దారు పరిశీలన కోసం దరఖాస్తు పంపుతారు. అక్కడి నుంచి అనుమతి రాగానే.. దరఖాస్తుదారులకు కొత్త రేషన్ కార్డు మంజూరు చేస్తారు. మరోవైపు రేషన్ కార్డులో కొత్తగా పిల్లల పేర్లు నమోదు చేయడం కూడా ఇప్పుడు చాలా సులభం. ఎవరినైతే రేషన్ కార్డులో చేర్చాలని అనుకుంటున్నారో ఆ పిల్లల ఆధార్ కార్డుతో పాటుగా, పుట్టినరోజు ధ్రువపత్రం, తల్లిదండ్రుల రేషన్ కార్డు వివరాలు ఉంటే సరిపోతుంది. ఈ వివరాలతో సచివాలయంలోని డిజిటల్ సహాయకులను సంప్రదిస్తే.. వారు వివరాలు నమోదు చేసి.. స్థానిక వీఆర్వో, తహసీల్దారు వద్దకు పంపుతారు. వారి నుంచి అనుమతి రాగానే రేషన్ కార్డులో కొత్త పేర్లు చేరుస్తారు. అలాగే రేషన్ కార్డులలో అడ్రస్ మార్పునకు కూడా అవకాశం కల్పించారు. ఇంకా ఏవైనా సందేహాలు ఉంటే సచివాలయాల్లో సంప్రదించాలని అధికారులు సూచించారు. అలాగే జనవరి - జూన్ మధ్యన రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే.. వారికి జులై నెలలో కొత్త బియ్యంకార్డులు అందిస్తారు. అలాగే జులై నుంచి డిసెంబర్ వరకూ దరఖాస్తు చేసుకున్న వారికి జనవరి నెలలో కొత్త రేషన్ కార్డులు జారీ చేయనున్నారు.

# కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి దంపతులు







**ఉప్పల్, డిసెంబర్ 12 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ హెచ్‌ఎండిఏ బాగాయత్ లో కాలభైరవ స్వామి బ్రహ్మోత్సవాలలో శుక్రవారం ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి, ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. దేవాలయానికి వచ్చిన రజిత పరమేశ్వర్ రెడ్డి కీ అర్చకులు ,దేవాలయ కమిటి సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ కాలభైరవ స్వామి దేవాలయం లో నిర్వహించిన బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమం లో పూజల ప్రభాకర్ ,ఈగ సంతోష్ ముదిరాజ్,నిధానకవి సుధాకర్, శామీర్పేట్ వినోద్ రెడ్డి, కంచ మీది శివయ్య ముదిరాజ్,తెల్కల మోహన్ రెడ్డి,లింగంపల్లి రామకృష్ణ,సల్లా ప్రభాకర్ రెడ్డి,రమాకాంత్ రెడ్డి,శామీర్పేట్ రాకేష్ రెడ్డి ,మంద మురళీకృష్ణ రెడ్డి,ఉపేందర్ రాజు,రెడ్డిగారి సంజీవ్ రెడ్డి,వాళ్ళపు శ్రీకాంత్ యాదవ్,ఉపేందర్ రెడ్డి,ఎల్లారి నర్సింహ రెడ్డి,లెక్కల అంజి రెడ్డి,దేవి రెడ్డి,బొమ్మ రత్నం,బీమ్ సేన్,ఉపేందర్ యాదవ్,తుమల్ల రాజేందర్ రెడ్డి,అలుగులు అనిల్ కుమార్,గరిదాస్ వెంకటేష్,సీసాల గణేష్,ప్రమోద,నాగూర్ భాషా,పీరంభి,మమత,రజిత తదితరులు పాల్గొన్నారు.

---

ప్రారంభం కానున్నాయి. గోదావరి తీరం వెంట ఉన్న ఘాట్‌లను పునరుద్ధరించడం, తాత్కాలిక స్నాన ఘాట్‌లు ఏర్పాటు చేయడం, రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించడం వంటి పనులను జిల్లాల కలెక్టర్లు ముందుగా ప్రణాళికలో పెట్టారు. పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు రాష్ట్రంలోని వివిధ ఘాట్‌లకు చేరుకునే అవకాశం ఉండటంతో, సంబంధిత అధికారులు ఇప్పటికే ప్రాథమిక పరిశీలనలు చేపట్టారు.

గెజిట్ కూడా విడుదలఉత్తర్వుల ప్రకారం, పుష్కరాల తేదీల నోటిఫికేషన్‌ను శుక్రవారం అసాధారణ గెజిట్‌లో ప్రచురించనున్నారు. సర్కారు తరఫున ఉత్తర్వులు జారీ చేసిన ఎక్స్ఆఫిషియో సెక్రటరీ డాక్టర్ ఎం. హరి జవహర్లాల్, అన్ని సంబంధిత విభాగాలు తమ ప్రణాళికలను వేగవంతం చేయాలని సూచించారు. ఈసారి పుష్కరాలు వేసవి ముగింపు నాటికి రావడంతో, తాగునీటి అవసరాలు, ఆరోగ్య సేవల నిర్వహణ, రాత్రివేళల భద్రత వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రభుత్వం భావిస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రత్యేక పూజలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దేవస్థానాలు కూడా పుష్కరాల సందర్భంగా ప్రత్యేక పూజలు, స్నాన ఘాట్ సేవలు, భక్తులకు సౌకర్యాలు అందించేందుకు ఏర్పాట్లు ప్రారంభించాయి. ముఖ్యంగా రాజమహేంద్రవరం, పోలవరం, భద్రాచలం, కోరుకొండ, కోటిపల్లి, దొండపూడి వంటి ప్రాంతాల్లో రద్దీ అధికంగా ఉండే అవకాశంతో, స్థానిక అధికారులు ముందస్తు చర్యలను ముమ్మరం చేస్తున్నారు. ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా ట్రాఫిక్ డైవర్షన్‌లు, పార్కింగ్ స్థలాల ఏర్పాటు, వైద్య బృందాల నియామకం వంటి ఏర్పాట్లపై విభాగాలు పర్యవేక్షణ చేపట్టనున్నాయి.



# టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి మరో వివాదం.. వరుసగా వాట్సాప్ స్టేటస్‌లు



**నమస్తే హైదరాబాద్ :** ఎన్టీఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఎపిసోడ్ మరోసారి టీడీపీకి తలనొప్పి మారింది. తన వాట్సాప్ స్టేటస్‌లతో సొంత పార్టీ నేతల్ని టార్గెట్ చేశారు. 'నువ్వు దేనికి అధ్యక్షుడివి ??? పేకాట క్లబ్ కా ???.. పేకాట కోసం ఆఫీస్ పెట్టావంటే ...నువ్వు నిజంగా రాయల్.. కొండపర్వ గట్టు దగ్గర డే అండ్ నైట్ మ్యాచ్' అంటూ వాట్సాప్ స్టేటస్ పెట్టుకున్నారు. తిరువూరు నియోజకవర్గం విస్సన్నపేట మండల టీడీపీ అధ్యక్షుడు రాయల సుబ్బారావు టార్గెట్‌గా ఈ స్టేటస్‌లు పెట్టినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే రాయల సుబ్బారావు చాలా కాలంగా పేకాట ఆడిస్తున్నారంటూ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఆరోపించినట్లు తెలుస్తోంది. రాయల సుబ్బారావు విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని వర్గమని ప్రచారం జరుగుతోంది. తిరువూరులో కొలికపూడి శ్రీనివాసరావు వాట్సాప్ స్టేటస్‌ల ఎపిసోడ్ చర్చనీయాంశంగా మారింది.

కొలికపూడి శ్రీనివాసరావు వరుసగా వివాదాల్లో చిక్కుకుంటున్నారు. గతంలో తిరువూరు బెల్ట్ షాపుల విషయంలో, స్థానిక టీడీపీ నేతల అంశంలో చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. అప్పుడే టీడీపీ అధిష్టానం ఎమ్మెల్యేను పిలిచి మందలించింది. ఆ తర్వాత కొలికపూడి శ్రీనివాసరావు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని ఎయిర్‌పోర్ట్‌లో కలవడం దుమారం రేపింది.. అయితే ఎమ్మెల్యే ఈ అంశంపై క్లారిటీ ఇచ్చారు. పెద్దిరెడ్డి విమానాశ్రయంలో కనిపిస్తే పలకరించానని.. అంతకమించి రాజకీయ ప్రాధాన్యం లేదని తేల్చి చెప్పారు. ఈ విషయాన్ని తాను అధిష్టానం పెద్దలకు కూడా చెప్పానన్నారు. ఆ వివాదం సమసిపోయిందనుకుంటున్న సమయంలో ఇటీవల మరో వివాదానికి తెర తీశారు.. ఈసారి ఏకంగా సొంత పార్టీ ఎంపీపై ఆరోపణలు చేశారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)పై సంచలన వ్యాఖ్యలు చేశారు. తిరువూరు టికెట్ కోసం కేశినేని చిన్ని తన దగ్గర నుంచి డబ్బులు వసూలు చేశారంటూ ఆరోపించారు. ఈ మేరకు బ్యాంక్ స్టేట్‌మెంట్ల పేరుతో సోషల్ మీడియా వేదికగా కొన్ని పోస్టులు పెట్టారు. ఈ ఎపిసోడ్ కొద్దిరోజులు నడిచింది.. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా రంగంలోకి దిగారు. పార్టీకి డ్యామేజ్ చేసేలా నేతలు వ్యవహరిస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కొలికపూడి పార్టీకి నష్టం చేకూర్చేలా వ్యవహరించారని అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది. కొలికపూడిని పిలిచి వివరణ కూడా తీసుకున్న సంగతి తెలిసిందే.. కేశినేని చిన్నిని కూడా పిలిచి విచారణ చేశారు. అయితే ఆ వివాదం కూడా అంతటితో ముగిసింది అనుకున్నారు. ఇంతలో మరోసారి కొలికపూడి సొంత పార్టీ నేతల్ని టార్గెట్ చేయడం హాట్‌టాపిక్ అయ్యింది. ఇలా వరుస వివాదాలు రావడంతో.. ఈసారి టీడీపీ అధిష్టానం శ్రీనివాసరావు అంశంలో ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందన్నది ఆసక్తికరంగా మారింది.

# విశాఖలో కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్‌కు సీఎం చంద్రబాబు శంకుస్థాపన

**నమస్తే హైదరాబాద్ :** పర్యాటక కేంద్రంగా పేరుగాంచిన విశాఖపట్నం, ఇప్పుడు టెక్నాలజీ హబ్‌గా రూపుదిద్దుకుంటోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలో బలమైన ఐటీ పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నామని, అందులో భాగంగానే ప్రపంచ ప్రఖ్యాత ఐటీ సంస్థలు విశాఖకు తరలివస్తున్నాయని ఆయన తెలిపారు. శుక్రవారం నాడు విశాఖపట్నంలోని కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి ముఖ్యమంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో కాగ్నిజెంట్ సీఈఓ రవికుమార్ కీలక ప్రకటన చేశారు. తమ సంస్థ ద్వారా విశాఖలో 25 వేల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.కాగ్నిజెంట్ సంస్థ మొత్తం రూ.1,583 కోట్ల పెట్టుబడితో ఈ అత్యాధునిక క్యాంపస్‌ను నిర్మించనుంది. 2033 నాటికి మూడు దశల్లో నిర్మాణం పూర్తి కానుండగా, మొదటి దశను 2026 నాటికి అందుబాటులోకి తీసుకురానున్నారు. అప్పటివరకు తాత్కాలిక కార్యాలయంలో కార్యకలాపాలు కొనసాగుతాయి. ఈ క్యాంపస్‌లో ప్రధానంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్మెషీన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్ సొల్యూషన్స్ వంటి భవిష్యత్ సాంకేతికతలపై దృష్టి సారించనున్నారు.ఈ కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ, "మూడు దశాబ్దాల క్రితం హైదరాబాద్‌లో ఐటీకి పునాదులు వేశాం. ఆ విజన్ కారణంగానే నేడు ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నారు. ఇప్పుడు ఏఐ టెక్నాలజీలో కూడా ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ తీసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆ దిశగానే విశాఖను నాలెడ్జ్ ఎకానమీ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం" అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా కాగ్నిజెంట్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆ సంస్థలో 85 శాతం మంది ఉద్యోగులు భారతీయులే కావడం గర్వకారణమని కొనియాడారు. భవిష్యత్తులో ఈ క్యాంపస్‌లో లక్ష మంది ఉద్యోగులు పనిచేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం కాగ్నిజెంట్ తొలుత 8 వేల ఉద్యోగాలు కల్పించాల్సి ఉంది. అయితే శంకుస్థాపన కార్యక్రమానికి ముందు సీఈఓ రవికుమార్‌తో ప్రత్యేకంగా మాట్లాడిన చంద్రబాబు, విశాఖ యువత కోసం ఉద్యోగాల సంఖ్యను 25 వేలకు పెంచాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి కోరికను మన్నించిన రవికుమార్, 25 వేల ఉద్యోగాలు ఇస్తామని ఇవాళ వేదికపైనే ప్రకటించారు. విశాఖకు రావడం తన సొంతింటికి వచ్చినట్టుగా ఉందని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.విశాఖ నగరం అత్యుత్తమ కనెక్టివిటీ,




నివాసయోగ్యమైన వాతావరణం కలిగి ఉందని సీఎం తెలిపారు. "భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, మెట్రో రైలు వంటి సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంగా విశాఖను తీర్చిదిద్దుతాం. దేశంలోనే మహిళలకు అత్యంత సురక్షితమైన నగరం కూడా ఇదే. 2032 నాటికి విశాఖ ఎకనామిక్ రీజియన్‌ను 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మారుస్తాం," అని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ఐటీ కంపెనీలకు ఎకరా భూమిని 99 పైసలకే కేటాయించడం ఒక గేమ్ ఛేంజర్ అని అభివర్ణించారు.కాగ్నిజెంట్‌తో పాటు టెక్ తమ్మిన, సత్వ డెవలపర్స్, ఇమాజిన్నోవేట్, ఫ్లూయెంట్ గ్రిడ్, మదర్సన్ టెక్నాలజీస్, క్వార్క్స్ టెక్నోసాఫ్ట్ తదితర కార్యాలయాలకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సంస్థల ద్వారా రాష్ట్రానికి అదనంగా రూ.3,740 కోట్ల పెట్టుబడులు, 41,700 ఉద్యోగాలు లభించనున్నాయి. ఇప్పటికే నగరంలో 150కి పైగా టెక్ కంపెనీలు పనిచేస్తున్నాయని, గూగుల్ కూడా త్వరలో డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్, ఎంపీ భరత్, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విశాఖపట్నంలో ఐటీ కంపెనీలకు శంకుస్థాపన..

## కాగ్నిజెంట్ సహా ఒకే రోజు 8 ఐటీ కంపెనీలు




**నమస్తే హైదరాబాద్ :** విశాఖపట్నం నగరాన్ని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న చర్యలు ఫలితాలను ఇస్తున్నాయి. ఈ క్రమంలోనే సాగరతీరం విశాఖలో మరో ప్రముఖ ఐటీ సంస్థ కొలువు దీరనుంది. కాపులుప్పాడలోని ఐటీ హిల్స్‌లో ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ కొత్త క్యాంపస్ నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన జరిగింది. ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐటీ మంత్రి నారా లోకేష్, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాగ్నిజెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు. మరోవైపు విశాఖపట్నం వేదికగా కాగ్నిజెంట్ సంస్థ తాత్కాలికంగా కార్యకలాపాలు కూడా ప్రారంభించింది. అలాగే మరో 7 ఐటీ, ఐటీ ఆధారిత కంపెనీలను శంకుస్థాపన చేశారు.

చంద్రబాబు శంకుస్థాపన చేసిన కంపెనీల వివరాలు

కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్
టెక్ తమ్మిన
సత్వ డెవలపర్స్
ఇమాజిన్నోవేట్ టెక్ సొల్యూషన్స్
ఫ్లూయెంట్ గ్రిడ్ లిమిటెడ్
మదర్సన్ టెక్నాలజీస్
క్వార్క్స్ టెక్నోసాఫ్ట్
ఏసీఎన్ హెల్త్ కేర్, ఆర్సీఎం సర్వీసెస్
నానైల్ టెక్నాలజీస్

అనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడిన చంద్రబాబు.. అన్ని కంపెనీలు ప్రారంభమైతే యువతకు 20 లక్షల ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు వెల్లడించారు. మోస్ట్ హ్యాపియెస్ట్ సిటీగా విశాఖను తీర్చిదిద్దుతున్నామన్నారు.విశాఖ నాలెడ్జ్ ఎకానమీ, టెక్నాలజీకి కేంద్రంగా మారబోతోందని అన్నారు. భారతదేశంలో కాగ్నిజెంట్ సంస్థకు ఐదు కేంద్రాలు ఉన్నాయన్న చంద్రబాబు.. 2 లక్షల 41 వేల500 మంది భారత్ నుంచే కాగ్నిజెంట్ సంస్థకు పనిచేస్తున్నారని వివరించారు.

వీరిలో 80 శాతం మంది ఇండియన్సేనని వివరించారు. ఏడాదిలో 25 వేల మందికి ఉపాధి కల్పించేలా కాగ్నిజెంట్ విస్తరిస్తుందని చంద్రబాబు వెల్లడించారు. విశాఖలాంటి సుందరమైన నగరం ఎక్కడా లేదని.. త్వరలోనే విశాఖకు మెట్రో కూడా వస్తోందని వెల్లడించారు. వచ్చే ఏడాది ఆగస్టు నాటికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పూర్తి చేసి అందుబాటులోకి తెస్తామని చంద్రబాబు వివరించారు.

విశాఖలో కాగ్నిజెంట్ కార్యకలాపాలు ప్రారంభం..

మరోవైపు విశాఖలో కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభమైంది. ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభమైంది.. రుషికొండ ఐటీ పార్కు, హిల్-2పై మహతి ఫిన్‌టెక్ భవనంలో కాగ్నిజెంట్ తాత్కాలిక కార్యాలయం ప్రారంభించారు. వేయిమంది సీటింగ్ సామర్థ్యంతో దీన్ని తీర్చిదిద్దారు.

మరోవైపు కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటయ్యే వరకూ దీనిలో తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తారు. కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో 21.31 ఎకరాలలో కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటు చేస్తున్నారు. రూ.1,583 కోట్లతో కాగ్నిజెంట్ సంస్థ దీనిని ఏర్పాటు చేస్తోంది. దీని ద్వారా 8,000 మందికి ఉపాధి లభిస్తుంది. 2029 నాటికి మొదటిదశ, 2033 నాటికి మూడు దశలను పూర్తి చేసేలా ప్రణాళికలు రచించారు.

# విశాఖ ఉక్కు కర్మాగారంలో అగ్నిప్రమాదం

**నమస్తే హైదరాబాద్ :** విశాఖపట్నంలో ఐటీ సంస్థ కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్ నిర్మాణానికి సీఎం చంద్రబాబు, లోకేశ్ శంకుస్థాపన చేశారు. కాపులుప్పాడ ఐటీ హిల్స్‌లో 21.31 ఎకరాల భూమిని కాగ్నిజెంట్‌కు ప్రభుత్వం కేటాయించింది. ఈ క్యాంపస్‌ను మూడు దశల్లో రూ.1,583 కోట్లతో నిర్మించనున్నారు. కాగ్నిజెంట్‌తో పాటు సత్వా, మరో ఏడు ఐటీ సంస్థలకు భూమిపూజ జరిగింది. వెయ్యి సీటింగ్ కెపాసిటీతో ఉన్న కాగ్నిజెంట్ తాత్కాలిక క్యాంపస్‌లో కార్యకలాపాలు కూడా శనివారం ప్రారంభం కానున్నాయి



# కొండపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి శ్రీకారం చుట్టిన మున్సిపల్ ఛైర్మన్ చిట్టిబాబు..

## ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ చొరవతో శరవేగంగా అభివృద్ధి పనులు..



**నమస్తే హైదరాబాద్ :** కొండపల్లి నగరం లోని 3వవార్డులో కొండపల్లి పురపాలక చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు స్థానిక నాయకులతో పర్యటించారు.ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ ఆదేశాల మేరకు వార్డుల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా స్థానికులు చైర్మన్ చిట్టిబాబుకి స్థానిక సమస్యలను తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజీ సమస్య, త్రాగునీటి సమస్య,సిసి రోడ్ల నిర్మాణం పై దృష్టి సారించాలని కోరారు.చైర్మన్ చిట్టిబాబు దీనిపై తక్షణమే స్పందించి నివేదికను సిద్ధం చేసి పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.అదే విధంగా బాయిస్ హైస్కూల్ లో అంగన్వాడీ కేంద్రం నిర్మించినా కూడా నిరుపయోగంగా ఉందని, దానికి కావలసిన మౌలిక సదుపాయాల ఏర్పాటు చేయాలని ఆయన దృష్టికి తీసుకు వచ్చారు ఆయన వెంటనే స్పందించి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చుట్టుకుదురు శ్రీనివాస్,కొండపల్లి టీడీపీ సీనియర్ నాయకులు కరిమికొండ బాలాజీ రావు,దామెర్ల వెంకట్రావు, కౌన్సిలర్ చుట్టుకుదురు వాసు, భయ్యా రాము,కొత్తపల్లి ప్రకాష్, చనుమోలు పద్మావతి, మొహమ్మద్ మహెబూబ్, సాయి మరియు కొండపల్లి మునిసిపాలిటీ జనసేన పార్టీ అధ్యక్షులు చెరుకుమల్లి సురేష్ పాల్గొన్నారు.

# పీడీఎస్ పక్కదారి పడితే కఠిన చర్యలు తప్పవు..

## అత్యంత పారదర్శకంగా పీడీఎస్‌ను అమలుచేయాలి..

## జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ




**నమస్తే హైదరాబాద్ :** జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థ (పీడీఎస్) అమలుకు సంబంధించి విస్తృత తనిఖీలు నిర్వహించాలని.. ఎక్కడైనా పక్కదారి పడితే చట్టం ప్రకారం కఠిన చర్యలు తప్పవని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ హెచ్చరించారు.

జేసీ ఇలక్కియ శుక్రవారం ప్రజా పంపిణీ వ్యవస్థ పనితీరు, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, నిల్వను అరికట్టే విషయాలపై జిల్లా పౌర సరఫరా శాఖ సిబ్బంది, రెవిన్యూ డివిజన్ అధికారులు, తహసీల్దార్లు, పశు సంవర్ధక శాఖ, మత్స్య శాఖ, పోలీస్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. సమన్వయ శాఖల అధికారుల బృందాలు బోర్డర్ చెక్ పోస్ట్ కు వచ్చే వాహనాలు, కోళ్ల ఫారాలు, చేపల చెరువులను విస్తృతంగా తనిఖీలు నిర్వహించాలన్నారు. ఎక్కడైనా ప్రజా పంపిణీ వ్యవస్థ కింద పంపిణీ చేసే బియ్యాన్ని వినియోగిస్తే 6ఏ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అదే విధంగా జిల్లాలోని అందరు ఎల్‌పీజీ డీలర్లతో సమావేశం నిర్వహించి గ్యాస్ పంపిణీ తీరుపై సమీక్షించారు. గ్యాస్ ఏజెన్సీకి సంబంధించిన డెలివరీ బాయ్స్ వినియోగదారులతో మర్యాదపూర్వకంగా మాట్లాడటం ముఖ్యమన్నారు. గ్యాస్ ధర కంటే ఎక్కువ మొత్తం వసూలు చేసినట్లు తేలితే సంబంధిత గ్యాస్ ఏజెన్సీలపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జేసీ ఇలక్కియ స్పష్టం చేశారు.

# ఎడతెగని నిరీక్షణ

## సవరణ తరువాతే కొత్త పుస్తకాల ముద్రణ
## ఇతర గ్రామాల్లోనూ తప్పని అవస్థలు
## పంట రుణాలు, రైతు సంక్షేమ పథకాలు అందని దైన్యం
## తహసీల్దారు కార్యాలయాలు చుట్టూ ప్రదక్షిణలు
## జిల్లాలో 55 వేల మంది రైతుల ఎదురుచూపులు




కర్నూలు, డిసెంబరు 12 జిల్లాలో 472 రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. 15 లక్షల ఎకరాల భూములు ఉన్నాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో మూడు విడతల్లో 252 గ్రామాల్లో 2.25 లక్షల ఎకరాల్లో భూ రీ-సర్వే చేశారు. సుమారు 2.25 లక్షల ఎకరాల్లో రీ-సర్వే చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రతి మండలంలో ఒక రెవెన్యూ గ్రామం చొప్పున రీ-సర్వే చేపట్టారు. ఆ గ్రామంలో పూర్తిస్థాయిలో సర్వే పనులు పూర్తి చేసి ఆ తరువాత మరో గ్రామం ఎంపిక చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రీ-సర్వే చేసిన గ్రామాల్లో భూ రికార్డుల్లో ఎన్నో తప్పులు దొర్లాయి.

7లో

# విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని చంద్రబాబు దిశానిర్దేశం



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లో కీలకమైన విశాఖపట్నం ఎకనమిక్ రీజియన్ సమగ్ర అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. 2032 నాటికి ఈ ప్రాంతాన్ని 125 నుంచి 135 బిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఇవాళ విశాఖలో వీఈఆర్ మాస్టర్ ప్లాన్‌పై మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో వీఈఆర్ పరిధిలోకి వచ్చే 9 జిల్లాల కలెక్టర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వీఈఆర్ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. ముఖ్యంగా రోడ్లు, రైలు మార్గాలు, పోర్టులు, లాజిస్టిక్స్ వంటి కీలక మౌలిక సదుపాయాలకు సంబంధించి మొత్తం 49 ప్రాజెక్టుల పురోగతి, భవిష్యత్ కార్యాచరణపై సమీక్షించారు. వాణిజ్యం, పరిశ్రమలు, మున్సిపల్ పరిపాలన, పర్యాటకం, ఐటీ, వ్యవసాయం, విద్య, వైద్యారోగ్యం, నైపుణ్యాభివృద్ధి, విద్యుత్ వంటి ప్రతి రంగానికి వేర్వేరుగా స్పష్టమైన కార్యాచరణ ప్రణాళికరూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి శాఖ నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలని సూచించారు. వీఈఆర్ పరిధిలో ప్రస్తుతం కొనసాగుతున్న, కొత్తగా చేపట్టాల్సిన రైల్వే ప్రాజెక్టులు, జాతీయ రహదారుల నిర్మాణంపైనా ప్రత్యేకంగా చర్చించారు. మౌలిక వసతుల కల్పనకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా పారిశ్రామిక, వాణిజ్య కార్యకలాపాలు వేగవంతం అవుతాయని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ కీలక సమావేశంలో మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు, పి. నారాయణ, టీజీ భరత్, కందుల దుర్గేష్, కొండపల్లి శ్రీనివాస్, డోలా బాల వీరాంజనేయ స్వామి, కొల్లు రవీంద్ర... 9 జిల్లాల కలెక్టర్లు, పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్: పంచాయతీరాజ్ పాలన బలోపేతానికి కీలక సంస్కరణలు ప్రారంభం.

**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్‌లో పంచాయతీరాజ్ పాలనను మరింత బలోపేతం చేసి, గ్రామ స్వరాజ్య సాధన దిశగా కీలక సంస్కరణలకు శ్రీకారం చుట్టారు డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల మంత్రి పవన్ కళ్యాణ్. మంత్రిగారి ఆదేశానుసారం, శాఖ అధికారులు మరియు క్షేత్ర స్థాయి అధికారులతో క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహిస్తూ, గ్రామీణ పరిపాలన వ్యవస్థను కొత్త దిశలో మార్చే ప్రయత్నాలు ప్రారంభించబడ్డాయి. గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల్లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి హోదా, ఉద్యోగుల పనితీరు, విధులు, మరియు పాలన విధానాలపై సమీక్ష చేసి భవిష్యత్ సంస్కరణల రూపరేఖలను పవన్ కళ్యాణ్ స్పష్టంగా వెల్లడించారు. గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధి వేగవంతం కావాలని, ప్రజలకు సేవలపై సంతృప్తి పెరగాలంటే పరిపాలన విధానాలు మరింత సమర్థవంతంగా ఉండాలి అని ఆయన చెప్పారు. స్వచ్ఛ రథం, మ్యాజిక్ డ్రెయిన్ వంటి పైలట్ ప్రాజెక్టులను ఉదహరిస్తూ, ప్రజలకు ప్రత్యక్ష ఉపయోగపడే ఇలాంటి నూతన ఆలోచనలను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాల్సిన అవసరాన్ని పవన్ కళ్యాణ్ గుర్తుచేశారు. గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా, పారిశుధ్య రంగాల్లో విస్తృత మార్పులు తీసుకురావడం కూటమి ప్రభుత్వ లక్ష్యంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. జల్ జీవన్ మిషన్ పనుల పర్యవేక్షణను సాంకేతికంగా మరింత బలోపేతం చేయాలని, నీటి సరఫరా పథకాలు సమర్థవంతంగా అమలు అయ్యేలా, నీటి నాణ్యత పరీక్షలు కచ్చితంగా జరగడం కోసం అధికారులను ఆదేశించారు. నిర్వహణ పనులను సమయానుకూలంగా చేపట్టేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. అంతేకాక, ఉపాధి హామీ పథకం అమలు, పర్యవేక్షణపై కూడా విస్తృత సమీక్ష చేశారు పవన్ కళ్యాణ్. గ్రామ సభ తీర్మానాలకు అనుగుణంగా పనులు చేపట్టే బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉందని, ఈ పథకం ద్వారా



శ్రామికుల్లో సానుకూల ప్రభావం తేవాలని స్పష్టం చేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల్లో తీసుకువచ్చే ప్రతి సంస్కరణ ప్రజలకు ప్రత్యక్షంగా మేలు చేకూర్చేలా ఉండాలి అని పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు. శాఖల్లో అమలు చేయాల్సిన సంస్కరణలు, బెస్ట్ ప్రాక్టీసెస్‌పై సమగ్ర నివేదికను త్వరితగతిన సమర్పించాలని అధికారులు ఆదేశించారు. ఈ అంశంపై వారం రోజుల్లో మరొకసారి సమీక్ష జరగనుంది. ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ, ఓఎస్డీ వెంకట కృష్ణ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బ్రిటీష్ కాలనం నాటి చట్టాలకు స్వస్తి,,,కొత్త చట్టం తీసుకురానున్న ఏపీ సర్కార్



**నమస్తే హైదరాబాద్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో డిసెంబర్ 11న జరిగిన మంత్రివర్గ సమావేశంలో కీలక అంశాలకు ఆమోదం తెలిపారు. అందులో భాగంగా బ్రిటిష్ కాలం నాటి పాత చట్టాలను రద్దు చేసి.. జైళ్ల సంస్కరణల దిశగా ఏపీ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. కేంద్ర హోం శాఖ రూపొందించిన 'మోడల్ ప్రిజన్స్ యాక్ట్ 2023'కు అనుగుణంగా.. 'ది ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ యాక్ట్, 2025' ముసాయిదా బిల్లుకు ఆమోదముద్ర వేసింది. ఈ బిల్లును త్వరలో శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. అయితే ఈ బిల్లులో పలు కీలక ప్రతిపాదనలు పొందుపర్చారు.

జైళ్లల్లో ఖైదీలు మొబైల్ ఫోన్లు వంటి నిషేధిత వస్తువులు వినియోగిస్తే.. వారికి సహకరించే సిబ్బందికి కూడా కఠిన శిక్షలు విధించేలా చట్టంలో ప్రతిపాదించారు. ఈ చట్టం ప్రకారం.. ఖైదీల ఫిర్యాదులు, వినతుల పరిష్కారం కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేస్తారు. అందులో భాగంగా జైళ్ల అభివృద్ధి మండలి ఏర్పాటు చేస్తారు. అంతేకాకుండా జైళ్లలో శిక్ష అనుభవిస్తున్న ఖైదీల పట్ల సిబ్బంది వ్యవహార శైలి, వైఖరిలో మార్పుల ఉండాలని చట్టంలో కీలక మార్పులు పొందుపర్చారు. వారికి వృత్తి విద్య కోర్సులు, నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ ఇవ్వనున్నారు. ఖైదీలు జైలు నుంచి విడుదలయ్యాక.. మంచి ప్రవర్తనతో సమాజంలో భాగమయ్యాలే తీర్చిదిద్దనున్నారు. కొత్త చట్టంలో ఖైదీలకు వృత్తి విద్యా, నైపుణ్యాభివృద్ధిపై శిక్షణ అందించడంతో పాటు మహిళలు, ట్రాన్స్‌జెండర్లకు వేర్వేరుగా వసతి కల్పించాలని నిర్ణయించారు. అంతేకాకుండా జైళ్ల పరిపాలనలో పారదర్శకత కోసం విస్తృతంగా టెక్నాలజీ ఉపయోగించేందుకు కొత్త నిబంధనలు పొందుపర్చారు. కోర్టుల్లో విచారణ కూడా ఆన్‌లైన్ మోడ్‌లో జరుగుతుండటంతో.. జైళ్లలో శిక్ష అవుభవిస్తున్న ఖైదీలను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా న్యాయస్థానాల ఎదుట హాజరుపరిచేందుకు వీలు కల్పించారు. అంతేకాకుండా ఓపెన్, హై సెక్యూరిటీ జైళ్లు, సెమీ ఓపెన్ జైళ్ల ఏర్పాటు చేయడంతో పాటు వాటి నిర్వహణకు సంబంధించిన అంశాలను కొత్త చట్టంలో పొందుపర్చారు. తీవ్రమైన నేరాలు చేసేవారు, తరచూ నేరాలకు పాల్పడేవారి నుంచి సమాజాన్ని రక్షించేందుకు తీసుకునే చర్యలను కూడా ఇందులో ప్రస్తావించారు. పేద ఖైదీలకు న్యాయ సహాయం, పెరోల్ మంజూరు రూల్స్, సత్ప్రవర్తన కలిగిన ఖైదీల ముందస్తు విడుదలకు వీలుగా కొత్త నిబంధనలు రూపొందించారు. కాగా, గంజాయి వంటి నేరాలకు పాల్పడిన ఖైదీలకు.. మానసిక వైద్య నిపుణలతో కౌన్సెలింగ్ ఇప్పిచ్చి.. వారిలో సత్ప్రవర్తన తీసుకురావడంపై కూడా మరింత అధ్యయనం చేయాలని మంత్రివర్గ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# విశాఖను ఏపీకి ఆర్థిక శక్తి కేంద్రంగా తీర్చిదిద్దుతామన్న మంత్రి లోకేశ్



**నమస్తే హైదరాబాద్ :** విశాఖపట్నం ఇప్పుడు దేశంలోని ఇతర నగరాలతో కాకుండా ప్రపంచంతో పోటీ పడుతోందని, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు విశాఖను ఒక పవర్‌హౌస్‌గా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. అంతర్జాతీయ ఐటీ దిగ్గజం కాగ్నిజెంట్ విశాఖలో తన శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయడం చారిత్రక మైలురాయి అని ఆయన అభివర్ణించారు. శుక్రవారం నాడు విశాఖ మధురవాడలో కాగ్నిజెంట్ శాశ్వత క్యాంపస్ శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో లోకేశ్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్న తీరును, భవిష్యత్ ప్రణాళికలను వివరించారు. ప్రముఖ ఐటీ సంస్థ కాగ్నిజెంట్ సుమారు రూ.1500 కోట్ల పెట్టుబడితో విశాఖలో తన కార్యకలాపాలు ప్రారంభించడం ఒక కొత్త టెక్ యుగానికి నాంది అని లోకేశ్ అన్నారు. ఈ పెట్టుబడి ద్వారా తొలుత 8 వేల మందికి, భవిష్యత్తులో 25 వేల మందికి ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఇప్పటికే వెయ్యి మందితో తాత్కాలిక క్యాంపస్‌ను కూడా ప్రారంభించామని, ఇది కేవలం ఒక కార్యక్రమం కాదని, కాగ్నిజెంట్‌కు, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మధ్య బలమైన భాగస్వామ్యానికి ఆరంభమని పేర్కొన్నారు. ఈ కేంద్రం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, డిజిటల్ ఇంజినీరింగ్ వంటి అత్యాధునిక సాంకేతికతలపై దృష్టి సారిస్తుందని, తద్వారా విశాఖ డిజిటల్ ఎకోసిస్టమ్ మరింత బలోపేతం అవుతుందని వివరించారు. ఈ క్యాంపస్‌లోని ప్రతి సీటు కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, మన యువత కలలకు, భవిష్యత్తుకు వేదిక అని అన్నారు. కాగ్నిజెంట్‌లో పనిచేసే ఉద్యోగులంతా విశాఖకు బ్రాండ్ అంబాసిడర్లుగా మారాలని లోకేశ్ పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ దేశాన్ని, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని 25 ఏళ్ల యువకుల్లా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, వారి నుంచి యువత స్ఫూర్తి పొందాలని సూచించారు. రాష్ట్రంలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని భరోసా ఇచ్చారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి ఆంధ్రప్రదేశ్, విశాఖ, తెలుగు ప్రజలు గర్వపడేలా చేద్దామని అన్నారు.

# ప్రపంచ కప్ గెలిచిన అంధుల జట్టుతో పవన్ భేటీ



**నమస్తే హైదరాబాద్ :** ప్రపంచ కప్ గెలిచి దేశ కీర్తిని చాటిన భారత మహిళల అంధుల క్రికెట్ జట్టును ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అభినందించారు. మంగళగిరిలోని తన క్యాంపు కార్యాలయంలో జట్టు సభ్యులు, శిక్షకులు, సహాయక సిబ్బందితో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా క్రీడాకారిణుల ప్రతిభను కొనియాడుతూ, వారిని ఘనంగా సత్కరించారు. విశ్వవిజేతలుగా నిలిచిన క్రీడాకారిణులకు అభినందనలు తెలిపిన పవన్ కల్యాణ్, ఒక్కో క్రికెటర్‌కు రూ.5 లక్షల చొప్పున, శిక్షకులకు రూ.2 లక్షల చొప్పున చెక్కులను అందజేశారు. ప్రతి క్రీడాకారిణికి పట్టుచీర, శాలువాతో పాటు జ్ఞాపిక, కొండపల్లి బొమ్మలు, అరకు కాఫీ వంటి బహుమతులు అందించి గౌరవించారు. అంధ క్రికెటర్లు సాధించిన ఈ విజయం దేశానికే గర్వకారణమని ప్రశంసించారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ అంధ క్రికెటర్ల ప్రాక్టీస్ కోసం ప్రత్యేక సదుపాయాలు కల్పించాలని కోరుతూ అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు స్వయంగా విజ్ఞప్తి చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, క్రీడాకారిణులు తెలిపిన సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళతానని తెలిపారు. ఈ జట్టుకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దీపిక కెప్టెన్‌గా ఉండటం, మరో క్రీడాకారిణి పాంగి కరుణకుమారి కూడా జట్టులో ఉండటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన కెప్టెన్ దీపిక తన గ్రామమైన తంబలహట్టి తండాకు రహదారి సౌకర్యం కల్పించాలని కోరగా, వెంటనే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన కరుణకుమారి విజ్ఞప్తులపై కూడా తక్షణమే స్పందించాలని సూచించారు.

---

రికార్డుల్లో ఉన్న విస్తీర్ణం కంటే తక్కువ చూపడం, ఒకరి భూమిని మరొకరి పేరిట నమోదు చేయడం.. ఇనాం భూములు సమస్యలు.. ఇలాంటి లోపాలతో రైతుల్లో గందరగోళం సృష్టించారు. భూ రికార్డులు సరిచేయాలంటూ గత జనవరిలో జరి గిన గ్రామ సభల్లో వేలాది మంది రైతులు ఫిర్యాదులు చేశారు. ఆతరువాత ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పీజీఆర్ ఎస్)లో కూడా పెద్దఎత్తున ఫిర్యాదులు వచ్చాయి. భూ రికార్డుల్లో లోపాలు సరిచేసి రైతులకు భూయాజమాన్య హక్కు పత్రాలు (పట్టాదారు పాసు పుస్తకాలు) ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయం మంచిదే అయినా ఏడాది గడిచినా పాసు పుస్తకా లు అందక అన్నదాతలు పడుతున్న అవస్థలు ఎన్నో. అదిగో.. ఇదిగో అంటూ రెవెన్యూ అధికారులు పొంతన లేని సమధానాలు చెబు తుండడంతో పాసు పుస్తకాల కోసం తహసీల్దారు కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.

ప్రభుత్వ సాయం కోల్పోతున్న రైతులు

రీ-సర్వే గ్రామాల్లో రికార్డుల్లో లోపాలు, ఇనామ్ భూముల నమోదు చేసేందుకు జాయింట్ కలెక్టరు ఒక్కరికే ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీంతో భూ రికార్డుల లోపాలు సరిచేయడంలో అంతులేని జాప్యం జరుగుతోంది. జిల్లాలో 252 గ్రామాల్లో రీ-సర్వే చేస్తే ఇప్పటి వరకు 65 గ్రామాల్లో మాత్రమే లోపాలు సరిదిద్దారు. 187 గ్రామాల్లో పొరపాట్లు సరిదిద్దాల్సి ఉంది. అప్పటి వరకు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందని ద్రాక్షగా మారింది. రీ-సర్వే గ్రామాలతో పాటు ఇతర గ్రామాల్లో కూడా రైతులు కుటుంబ అవసరాలు, చేసిన అప్పులు తీర్చేందుకు ఎందరో రైతులు భూములు అమ్ముకున్నారు. కొన్నవారు రిజిస్ట్రేషన్ చేయించుకొని, మ్యూటేషన్, పట్టాదారు పాసు పుస్తకం కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసి ఏడాది గడిచినా పట్టాదారు పాసు పుస్తకాలు అందడం లేదు. ఫలితంగా రైతులు బ్యాంకుల్లో పంట రుణాలు, అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం ఆర్థిక సాయం కోల్పోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టాదారు పాసు పుస్తకాలు అందజేయాలని కోరుతున్నారు. అయితే.. రైతుల అవసరాన్ని కొన్ని మండలాల్లో రెవిన్యూ అధికారులు సొమ్ము చేసుకుంటున్నారు. పట్టాదారు పాసు పుస్తకం కోసం రూ.25 వేలకు పైగా డిమాండ్ చేస్తున్నారనే బలమైన ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రాజముద్రతో పట్టాదారు పాసు పుస్తకాలు

వైసీపీ ప్రభుత్వ హయాంలో 'వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు, భూరక్ష పథకం' పేరిట అప్పటి సీఎం జగన్ పెద్ద సైజు ఫొటోతో రైతులకు 'జగనన్న భూ హక్కు పత్రం' (పట్టాదారు పాసు పుస్తకం) జారీ చేశారు. జగన్ ఫొటో ఉన్న పట్టాదారు పాసు పుస్తకాలపై అప్పట్లో రైతుల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. సీఎం చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం వచ్చాక పట్టాదారు పాసు పుస్తకం విషయంలో తీసుకురావాల్సిన మార్పులపై అధ్యయ నం కోసం ఓ కమిటీ వేసింది. పాత పద్ధతిలోనే రాజముద్రతో, సెక్యూరిటీ ఫీచర్లతో పుస్తకాలు ముద్రించాలని ఆ కమిటీ నివేదిక ఇచ్చింది. ప్రతి పాసు పుస్తకంపై క్యూఆర్ కోడ్, ఆధార్ కార్డుతో సమగ్ర భూ వివరాలతో చూడగానే రైతుకు భూ హక్కుపై భరోసా, నమ్మకం కలిగేలా పట్టాదారు పాసు పుస్తకం డిజైన్ చేశారు. ఆగస్టు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా తొలి విడత 21.86 లక్షల పట్టాదాదరు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తామని రెవిన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ జూలై మాసంలో వెల్లడించారు. జిల్లాలో రీ-సర్వే పూర్తయిన 252 గ్రామాల్లో 21,588 జాయింట్ ఎల్‌పీఎం నంబర్లు ఇచ్చారు. 61,817 మంది రైతులకు రాజముద్రతో కూడిన పట్టాదారు పాసు పుస్తకాలు అందాల్సి ఉంది. వీరికి ఇప్పటికీ పాసు పుస్తకాలు అందక ఎన్నో అవస్థలు పడుతున్నారు. మిగిలిన గ్రామాల్లో ఎలాంటి ఇబ్బంది లేదని, రైతులకు యథావిధిగా పుస్తకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం భరోసా ఇచ్చినా క్షేత్రస్థాయిలో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. వాస్తవాలు కొన్ని:

కోడుమూరు నియోజకవర్గంలో 51 రెవిన్యూ గ్రామాలు ఉంటే 33 గ్రామాల్లో రీ-సర్వే చేశారు. పట్టాదారు పాసు పుస్తకాల కోసం 3,353 మంది రైతులకు దరఖాస్తులు చేస్తే, రెండేళ్లుగా పుస్తకాలు అందలేదు. రైతులకు నిరీక్షణ తప్పడం లేదు.

మంత్రాయలం నియోజకవర్గంలో 101 రెవిన్యూ గ్రామాలు ఉన్నాయి. 64 గ్రామాల్లో రీ-సర్వే చేశారు. 144 మంది రైతులు పట్టాదారు పాసు పుస్తకాల కోసం 15 నెలలుగా ఎదురు చూస్తున్నారు.

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో 55 రెవిన్యూ గ్రామాలు ఉంటే 45 గ్రామాల్లో రీ-సర్వే చేశారు. దాదాపు 8,647 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందాల్సి ఉంది. జిల్లాలోనే అత్యధికంగా ఈ నియోజకవర్గంలో భూ హక్క పత్రాలు అందక అన్నదాతలు అవస్థలు పడుతున్నారు.

ఆదోని నియోజకవర్గంలో 46 రెవిన్యూ గ్రామాలు ఉన్నాయి. 28 గ్రామాల్లో రీ-సర్వే చేశారు. 14 గ్రామాల్లో 6,656 మంది రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు కోసం ఏడాదిన్నరకు పైగా రెవిన్యూ కార్యాలయం మెట్లక్కడం.. దిగడంతోనే సరిపోయింది.

ఆలూరు నియోజకవర్గంలో ఆలూరు, హొళగుంద, దేవనకొండ, హాలహర్వి మండలాల్లో 75 రెవిన్యూ గ్రామాల ఉంటే 56 గ్రామాల్లో రీ-సర్వే పూర్తి చేశారు. ఇప్పటి వరకు దాదాపుగా 24,956 మంది రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందాల్సి ఉంది.

పత్తికొండ నియోజకవర్గంలో కూడా ఇదే పరిస్థితి ఉంది.

త్వరలోనే పట్టాదారు పాసు పుస్తకాలు వస్తాయి - నూరుల్ కామర్, జాయింట్ కలెక్టర్, కర్నూలు:

జిల్లాలో 252 గ్రామాల్లో రీ-సర్వే జరిగింది. భూ రికార్డుల నమోదులు పలు లోపాలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయి. అదే క్రమంలో సెటిమెంట్ ఇనామ్, సర్వీస్ ఇనామ్ భూముల సమస్యలు కూడా ఉన్నాయి.

# సినిమా



## రజినీకాంత్ కోసం 7 రోజులు ఉపవాసం ఉన్న స్టార్ హీరోయిన్..

సౌత్ ఇండస్ట్రీలో టాప్ హీరోగా గుర్తింపు తెచ్చుకున్నారు సూపర్ స్టార్ రజినీకాంత్. ఒకప్పుడు సాధారణ బస్ కండక్టర్.. ఇప్పుడు కోట్లాది మంది అభిమానుల హృదయాలను గెలుచుకున్నారు. తెలుగు, తమిళం భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించారు. ఏడు పదుల వయసులోనూ బ్యాక్ టూ బ్యాక్ సినిమాలతో అలరించారు. ప్రస్తుతం జైలర్ 2 చిత్రంలో నటిస్తున్నారు. ఈరోజు (డిసెంబర్ 12న) రజినీకాంత్ పుట్టినరోజు. ఈ సందర్భంగా ఆయనకు సోషల్ మీడియాలో సినీప్రముఖులు, అభిమానులు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు. అయితే మీకు తెలుసా.. ? ఒకప్పుడు రజినీకాంత్ కోసం ఓ స్టార్ హీరోయిన్ ఏకంగా 7 రోజులు ఉపవాసం ఉన్నారట. ఇంతకీ ఆమె ఎవరో తెలుసా.. ? తనే దివంగత హీరోయిన్ శ్రీదేవి.సౌత్ ఇండస్ట్రీలో లేడీ సూపర్ స్టార్ గా ఇమేజ్ క్రియేట్ చేసుకున్నారు శ్రీదేవి. బాలనటిగా తెరంగేట్రం చేసి ఆ తర్వాత కథానాయికగా ఇండస్ట్రీలో చక్రం తిప్పింది. తెలుగు, హిందీ, కన్నడ, మలయాళం, తమిళం భాషలలో అనేక హిట్ చిత్రాల్లో నటించి మెప్పించారు. స్క్రీన్ పైనే కాకుండా రియల్ లైఫ్ లో సినీ పరిశ్రమలో పలువురు స్టార్స్ స్నేహితులుగా కొనసాగారు. అందులో శ్రీదేవి, రజినీ సైతం మంచి స్నేహితులు. వీరిద్దరు కలిసి దాదాపు 20 సినిమాల్లో నటించారు. అయితే ఒక సమయంలో రజినీకాంత్ అనారోగ్యంతో బాధపడుతున్న సమయంలో ఆయన కోసం శ్రీదేవి ఏడు రోజులు ఉపవాసం ఉన్నారట. 2011లో రజినీ ఆరోగ్య సమస్యలతో బాధపడుతుండగా.. ఆయన ఆరోగ్యం కోసం త్వరగా కోలుకోవాలని షిర్డీ సాయి బాబా పేరు మీద ఉపవాసం ఉన్నారట.రజినీ, శ్రీదేవి కలిసి అనేక హిట్ చిత్రాల్లో నటించారు. అలాగే రజినీతో కలిసి మొదటి సినిమా చేసిన సమయంలో శ్రీదేవి వయసు కేవలం 15 సంవత్సరాలు మాత్రమే. ప్రస్తుతం రజినీ జైలర్ 2 సినిమాలో నటిస్తున్నారు. కొన్ని రోజులుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది.





## ఈ పండు ఎక్కడ కనిపించినా వదలకండి..

సాధారణంగా శీతాకాలంలో మార్కెట్‌కు అనేక రకాల పండ్లు వస్తుంటాయి. అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ ఒకటి. దీనిని ధరేహులి (స్టార్ ఫ్రూట్) , కరంబల పండు, కరాంబోలా, కర్బుల, కరిమదల, కామరాద్రాక్షి, నక్షత్ర హులి వంటి పలు రకాల పేర్లతో పిలుస్తారు. ఈ పండు ఆక్సిడేసి కుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయ నామం అవెర్రోవా కారాంబోలా. స్టార్ ఫ్రూట్ రుచి కూడా అద్భుతంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి కూడా అంతే ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ స్టార్ ఫ్రూట్‌లో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుందని పోషకాహార నిపుణులు అంటున్నారు. కాబట్టి ఈ పండ్లు ఆరోగ్యానికి ఎంత ప్రయోజనకరంగా ఉంటాయో, ఏ సమస్యలను నయం చేస్తాయో ఇక్కడ తెలుసుకుందాం..

స్టార్ ఫ్రూట్ ఆరోగ్య ప్రయోజనాలు

స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ బి6 ఉంటుంది. ఇది శరీర జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. ఫలితంగా కేలరీలు త్వరగా కరిగిపోతాయి. కొవ్వు తగ్గుతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. అంతే కాదు ఇది కాలానుగుణ వ్యాధుల నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి త్వరగా ఉపశమనం కలిగిస్తుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. శీతాకాలంలో చర్మం పగిలిపోకుండా నిరోధిస్తుంది. సుమారు 100 గ్రాముల స్టార్ ఫ్రూట్‌లో దాదాపు 2.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్,ఆమ్లత్వం వల్ల కలిగే సమస్యల నుంచి ఉపశమనం అందించడం ద్వారా మలబద్ధకాన్ని తగ్గిస్తుంది.

నాడీ వ్యవస్థ కూడా మెరుగుపడుతుంది. నరాల బలహీనత తగ్గుతుంది. మెడ, భుజం నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. స్టార్‌ఫ్రూట్‌లో విటమిన్ ఎ కూడా పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా, ఇది కళ్ళను కూడా రక్షిస్తుంది. అంతే కాదు ఇది దృష్టిని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఈ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ళలో కంటిశుక్లం రాకుండా చేస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే విటమిన్ బి6 మెదడు పనితీరును పెంచుతుంది. మొత్తం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.



## ఇలా నిల్వ చేస్తే.. ఎన్ని రోజులైనా నిమ్మకాయలు ఫ్రెష్‌గా ఉంటాయ్!

వంటగదిలో తరచూ ఉపయోగించే వాటిల్లో నిమ్మ ఒకటి. వంట నుంచి చర్మ సంరక్షణ, ఇంటి శుభ్రపరచడం వరకు ప్రతిదానిలోనూ నిమ్మ రసం విస్తృతంగా ఉపయోగిస్తుంటాం. అందుకే చాలా మంది ఒకటి లేదా రెండు నిమ్మకాయలను కొనడానికి బదులుగా వాటిని పెద్ద పరిమాణంలో కొని ఇంట్లో నిల్వ చేస్తుంటారు. కానీ మార్కెట్లో కొన్న నిమ్మకాయలు రెండు రోజుల్లోనే ఎండిపోతాయి. వాటి రంగు గోధుమ రంగులోకి మారుతుంది. మీరు కూడా అదే సమస్యను ఎదుర్కొంటున్నారా?అయితే ఈ కింది చిట్కాలను అనుసరించడం ద్వారా నిమ్మకాయలను చాలా కాలం ఫ్రెష్‌గా ఉంచవచ్చు..నిమ్మకాయలను ఎలా నిల్వ చేయాలంటే..

కొనుగోలు చేసేటప్పుడు తీసుకోవల్సిన జాగ్రత్తలు

నిమ్మకాయలను ఎక్కువ కాలం తాజాగా ఉంచుకోవాలంటే ముందుగా మార్కెట్ నుంచి సరైన నిమ్మకాయను కొనాలి. నిమ్మకాయ చాలా గట్టిగా ఉంటే, దానిని కొనకండి. కొంచెం మెత్తగా ఉండే నిమ్మకాయను ఎంచుకోవాలి. అలాగే తాజా నిమ్మకాయ మంచి వాసన వస్తుంది. వాటిని కొనండి.

రిఫ్రిజిరేటర్‌లో ఎలా నిల్వ చేయాలి?

నిమ్మకాయలను ఎక్కువ కాలం తాజాగా ఉంచడానికి వాటిని నేరుగా రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయవద్దు. నిమ్మకాయలను బాగా కడిగి శుభ్రం చేయాలి. ఇప్పుడు ఒక గాజు సీసాలో నీటితో నింపి, నిమ్మకాయలను అందులో ఉంచి గాజు సీసా మూత గట్టిగా పెట్టి మూసివేసి రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయాలి. మీరు ఈ టిప్స్ పాటిస్తే నిమ్మకాయలు త్వరగా చెడిపోకుండా తాజాగా ఉంచవచ్చు. ఇదే విధంగా నిమ్మరసాన్ని కూడా రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేయవచ్చు.

రిఫ్రిజిరేటర్ లేకుండా ఎలా నిల్వ చేయాలి? మీకు రిఫ్రిజిరేటర్ లేకపోయినా పర్వాలేదు. నిమ్మకాయలను ఎక్కువ కాలం తాజాగా ఉంచేలా నిల్వ చేయవచ్చు. ఇందుకోసం, మొదట నిమ్మకాయను కడిగి, శుభ్రం తుడిచి, ఆపై నిమ్మకాయ ఉపరితలంపై తేలికగా నూనె రాయాలి.

## అండర్-19 ఆసియా కప్‌లో బోణీ కొట్టిన భారత్

క్రికెట్ జట్టు అండర్-19 ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌లో అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. దుబాయ్‌లోని ఐసీసీ అకాడమీలో శుక్రవారం జరిగిన తొలి మ్యాచ్‌లో కెప్టెన్ ఆయుష్ మాత్రే నేతృత్వంలోని టీమిండియా, ఆతిథ్య యూఏఈ %ఖ%19 జట్టుపై 234 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఈ విజయంలో ప్రధాన పాత్ర పోషించింది 14 ఏళ్ల యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశి. వైభవ్ కేవలం 95 బంతుల్లో 171 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో బ్యాట్‌తో తుఫాను సృష్టించాడు. వైభవ్ ధాటికి భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి ఏకంగా 433 పరుగుల భారీ స్కోరును నమోదు చేసింది.వన్డే ఫార్మాట్‌లో జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో వైభవ్ సూర్యవంశి బ్యాటింగ్ విధ్వంసం సృష్టించింది. క్రీజులోకి వచ్చిన తర్వాత కొద్దిసేపు నిదానంగా ఆడినప్పటికీ, ఆ తర్వాత దూకుడు పెంచడానికి ఎక్కువ సమయం తీసుకోలేదు. కేవలం 30 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేసిన వైభవ్ ఆ తర్వాత మరింత వేగంగా ఆడి 56 బంతుల్లోనే సెంచరీ మార్క్‌ను అందుకున్నాడు. శతకం తర్వాత కూడా అతని దూకుడు కొనసాగింది. వైభవ్ చిరస్మరణీయ ఇన్నింగ్స్‌లో 14 సిక్సర్లు, 9 ఫోర్లు ఉన్నాయి. వైభవ్‌తో పాటు ఇతర బ్యాటర్లు ఆరన్ జార్జ్, విహాన్ మల్హోత్రా కూడా హాఫ్ సెంచరీలు సాధించగా, అభిజ్ఞాన్ కుండూ, కనిష్క్ చౌహాన్ కూడా మెరుపు ఇన్నింగ్స్‌లతో జట్టు భారీ స్కోరుకు తోడ్పడ్డారు. 433 పరుగుల అసాధ్యమైన లక్ష్యంతో బరిలోకి దిగిన యూఏఈ జట్టుకు తొలి నుంచే ఎదురుదెబ్బలు తగిలాయి. కేవలం 53 పరుగులకే 6 వికెట్లు కోల్పోయి ఓటమి అంచున నిలిచింది. అయినప్పటికీ, యూఏఈ బ్యాటర్లు పృథ్వీ మధు, ఉదీశ్ సూరి ఆ తర్వాత సుదీర్ఘ భాగస్వామ్యాన్ని నెలకొల్పి, దాదాపు 24 ఓవర్ల పాటు భారత బౌలర్లకు వికెట్ దక్కకుండా నిరోధించారు. పృథ్వీ ఔటైన తర్వాత కూడా సూరి, సాలెహ్ అమీన్‌తో కలిసి ఆడి, జట్టు ఆలౌట్ కాకుండా చూసుకున్నారు. చివరికి యూఏఈ 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 199 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో టీమిండియా 234 పరుగుల భారీ తేడాతో విజయాన్ని అందుకుంది.భారత్ తమ తదుపరి మ్యాచ్‌ను డిసెంబర్ 14 ఆదివారం నాడు దాయాది పాకిస్తాన్ తో ఆడనుంది. పాకిస్తాన్ కూడా తమ తొలి మ్యాచ్‌లో మలేషియాను 297 పరుగుల భారీ తేడాతో ఓడించింది. ఆ మ్యాచ్‌లో పాకిస్తాన్ ఓపెనర్ సమీర్ మిన్హాస్ 177 పరుగుల సాయంతో 345 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా మలేషియా కేవలం 48 పరుగులకే ఆలౌట్ అయింది. రెండు జట్లు కూడా భారీ విజయాలతో టోర్నమెంట్‌ను ప్రారంభించడంతో, భారత్-పాక్ మ్యాచ్‌పై అంచనాలు మరింత పెరిగాయి.




## 177 కొట్టినా మనోడే తోపు

అండర్-19 ఆసియా కప్ 2025 టోర్నమెంట్‌లో భారత్, పాకిస్తాన్ మధ్య డిసెంబర్ 14న జరగనున్న మ్యాచ్ కోసం క్రికెట్ అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు. ఈ ఉత్సాహాన్ని మరింత పెంచేలా రెండు జట్ల ఓపెనర్లు తొలి మ్యాచ్‌లోనే తూఫాన్ సెంచరీలు నమోదు చేశారు. టీమిండియా తరఫున యువ సంచలనం వైభవ్ సూర్యవంశి 171 పరుగులు చేయగా, పాకిస్తాన్ బ్యాటర్ సమీర్ మిన్హాస్ ఏకంగా 177 పరుగులు సాధించాడు. అయితే ఎక్కువ పరుగులు చేసినప్పటికీ, సమీర్ మిన్హాస్ ఇన్నింగ్స్‌లో 14 ఏళ్ల భారత బ్యాటర్ చూపించిన విధ్వంసం, వేగం మాత్రం కనిపించలేదు.యూఏఈ వేదికగా జరుగుతున్న ఈ టోర్నమెంట్‌లో తొలి మ్యాచ్‌లోనే భారత బ్యాటర్ వైభవ్ కేవలం 95 బంతుల్లో 171 పరుగులు చేసి రికార్డు సృష్టించాడు. అదే సమయంలో పాకిస్తాన్ తరఫున 19 ఏళ్ల ఓపెనర్ సమీర్ మిన్హాస్ 177 పరుగులు చేసి, ఈ టోర్నమెంట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరు సాధించాడు. అయితే ఎక్కువ పరుగులు చేసినప్పటికీ, పరుగులు చేసిన వేగం విషయంలో సమీర్ మిన్హాస్ భారత స్టార్ వైభవ్ సూర్యవంశి కంటే చాలా వెనుకబడి ఉన్నాడు.

రెండు ఇన్నింగ్స్‌లను పోల్చి చూస్తే, వైభవ్ సూర్యవంశి కేవలం 30 బంతుల్లో హాఫ్ సెంచరీ, 56 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. దీనికి విరుద్ధంగా, పాకిస్తానీ బ్యాటర్ సమీర్ 73 బంతుల్లో 50 రన్స్, 122 బంతుల్లో సెంచరీని పూర్తి చేయగలిగాడు. వైభవ్ స్ట్రైక్ రేట్ విషయానికి వస్తే 95 బంతుల్లో 171 పరుగులతో 180 స్ట్రైక్ రేట్ కలిగి ఉన్నాడు. సమీర్ స్ట్రైక్ రేట్ చూస్తే 148 బంతుల్లో 177 పరుగులు చేశాడు 119 స్ట్రైక్ రేట్ కలిగి ఉన్నాడు. ఈ గణాంకాలను బట్టి, వైభవ్ బ్యాటింగ్ ఎంత విధ్వంసకరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.బౌండరీల విషయంలోనూ వైభవ్ సూర్యవంశి పైచేయి సాధించాడు. వైభవ్ తన ఇన్నింగ్స్‌లో ఏకంగా 14 సిక్స్‌లు, 9 ఫోర్లు కొట్టగా (మొత్తం 23 బౌండరీలు), సమీర్ మిన్హాస్ కేవలం 11 సిక్స్‌లు, 8 ఫోర్లు మాత్రమే కొట్టగలిగాడు. అంటే కేవలం 6 పరుగులు ఎక్కువగా చేసినా మిన్హాస్ మిగతా అన్ని అంశాల్లోనూ భారత యువ బ్యాటర్ కంటే వెనుకబడ్డాడు. అంతేకాకుండా వైభవ్ సూర్యవంశి తూఫాన్ ఇన్నింగ్స్ కారణంగానే భారత జట్టు 433 పరుగుల భారీ స్కోరు సాధించగా, పాకిస్తాన్ జట్టు కేవలం 345 పరుగులు మాత్రమే చేయగలిగింది.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..